


# SPANDANA
# ANNUAL MAGAZINE
# 2021 - 2022

**SR & BGNR**
**GOVT. ARTS & SCIENCE COLLEGE (A)**
**KHAMMAM.**

**: కళాశాల స్థల దాత :**






**CHIEF EDITOR :**

**Dr. Mohammad Zakirullah**
*Principal*

**EDITOR BOARD :**

Telugu :
**Dr. R. Seetha Rama Rao,** *Asst Prof of. Telugu*
**Dr. J. Ramesh,** *Asst Prof of. Telugu*

Hindi :
**Sri A. Sambasiva Rao,** *Asst Prof of. Hindi*

English :
**Dr. N. Vijaya Bhaskar Sharma,** *Asst Prof of. English*
**Dr. G. Vara laxmi,** *Asst Prof of. English*

**STUDENT EDITORS :**

**N. Bhavana Sree** - B.A., (HEPA)
**A. Deephi Sravanthi** - B.Sc., (BZC)
**D. Devender** - B.Com

**MAGAZINE ADVISORY COMMITTEE:**

**Dr. B. Venkateswara Reddy**, *Assoc Prof of. Poli. Sci*
**Sri T. Jeevan Kumar,** *Lect in Physics*
**Anjani Saraswathi,** *Asst Prof of. English & IQAC Coordinator*
**Dr. Ch. Sreenivaulu,** *Asst Prof of. Zoology*
**T. Nagur,** *Asst Prof of. History*
**Dr. P. Ramesh,** *Asst Prof of. Chemistry*
**Dr. A. Rama satyaathi,** *Asst Prof of Commerce*
**Dr. N. Gopi,** *Asst Prof of Economics*
**Sri B. Mohana Rao,** *Administrative Officer*



**Dr. Md. ZAKIRULLAH**
Principal

# MESSAGE

***"The purpose of education is to turn mirrors into windows."***
***— Sydney J. Harris***

The students in the Contemporary World have to be equiped with knowledge, confidence and competence to understand the flow of life and capable to turn the winds of change in ones own favour. The holistic development of our students makes them to be creative, innovative and sensitive human beings.

This magazine is one of the indicators which shows the endeavour of our institution to reach great heights of success. I congratulate all the students and staff who put their hearts in to this opuscule.

Over the years the college magazine has provided an opportunity for students to portray their topics of interest and share their ideas. I am very much happy to speak to you through this Magazine. Publishing a magazine is indeed a tedious and herculean task. In recent years, when our students are concerned more about their academic excellence, they have to be coaxed, persuaded and encouraged to exhibit their writing talents. The response of the students in contributing articles to the magazines was really overwhelming. The student's articles contributed for the college magazine has shown their intellectual insight and their excellent command on language. Once again, my message is: "Aim always High", as high as the sky to be good citizens and leaders of our beloved country. Wishing all the best.



Dr. Md. Zakirullah

# COLLEGE ANNUAL REPORT (2021-22)

**INTRODUCTION:**

SR&BGNR GASC(A) Khammam was established in 1956, caters to the students hailing from the semi urban and rural areas of mainly Telangana and Andhra Pradesh. The college provides university education to deserving candidates in a secular atmosphere and it is the most sought-after institution in the state. The college helps the students to become truly empowered citizens. The college has completed 65 years and making a remarkable contribution in the field of education.

**STAFF:**

102 full time teachers are working in the college.

**STRENGTH:**

Total strength of students in UG and PG is 3783.

**PROGRAMMES:**

Total number of programmes is 53 and 363 courses across all the programmes are offered by the college.

**AUTONOMY:**

Recognizing the potential of the college the UGC has conferred autonomous status to the college in the year 2016. As such the first year students admitted into UG will conform to the autonomous pattern of education. The teaching and evaluation are conducted in six semesters at UG level. The college follows the Choice Based Credit System (CBCS). The college has applied for Extension of Autonomous status in its second cycle.

**INFRASTRUCTURE:**

The colloege has 69 rooms and a good Library with a Reference section and a Reading Room, Spacious Playground. The college has arboretum and History museum. The Computer Center, TSKC Lab, the Health centre, the Gymnasium, the MANA TV (T-SAT Nipuna) and the Audio-Visual Department are the other supporting services provided by the college. The infrastructure in the college is conducive to the multifaceted courses that we offer. Our Library comprises over 50,000 books, a Reading Room with e-corner, Magazines and Newspapers. We firmly believe that education alone can take the society to dizzy heights.

**NAAC ACCREDITION:**

The College is gearing up for the 4th cycle of NAAC Accreditation. During the academic year 2016-2017, the college was assessed and re-accredited by NAAC with B++.

**IQAC:**

The Internal quality and Assessment Cell plays a crucial role in educational institutions. The cell ensures planning, guiding and monitoring Quality Assurance (QA) and Quality Enhancement (QE) activities of the colleges. The IQAC is the driving force and can be said as an umbrella of an institution that is engaged in coordinating, suggesting activities towards academic excellence. The Cell ushers in quality by chalking out strategies to enhance quality of education and achieve the institution’s objectives and goals.

**TSKC:**

The Telangana Skill Knowledge Centre (TSKC) in the college is a prestigious initiative of the State Government and our college has been identified as the nodal centre for TSKC activities.

At the TSKC, students are given training in Computer Skills, Aptitude and Communication Skills to instill confidence in the students to face the selection process for various companies. The TSKC interacts with various industries to conduct placement drives on campus and recruit students.

**RESULTS:**

| Programme Code | Program Name | Number of students appeared in the final year examination | Number of students passed in final year examination |
|---|---|---|---|
| 556 | B.A EHPA-EM | 4 | 3 |
| 556 | B.A EHPA-TM | 4 | 4 |
| 569 | B.A HPCA-EM | 2 | 2 |
| 654 | B.A EPPA-EM | 6 | 5 |
| 654 | B.A EPPA-TM | 4 | 4 |
| 555 | B.A HECA-EM | 1 | 1 |
| 557 | B.A HEP-EM | 79 | 61 |
| 557 | B.A HEP-TM | 82 | 69 |
| 569 | B.A HPCA-EM | 3 | 2 |
| 570 | B.A HPPA-EM | 35 | 33 |
| 570 | B.A HPP-TM | 21 | 19 |
| 577 | B.A THE-TM | 2 | 0 |
| 553 | B.A THP | 5 | 3 |
| 555 | B.A HECA-TM | 1 | 0 |
| 614 | B.SC MECS | 21 | 20 |
| 455 | B.SC BTBC | 11 | 11 |
| 464 | B.SC BTBZ | 8 | 8 |
| 507 | B.SC BTZC | 8 | 7 |
| 460 | B.SC BZCA | 21 | 12 |
| 466 | B.SC BZC-EM | 140 | 118 |
| 413 | B.SC MBBC | 3 | 2 |
| 408 | B.SC MBBZ | 3 | 3 |
| 409 | B.SC MBZC | 7 | 6 |
| 709 | B.SC MCCS | 50 | 45 |
| 705 | B.SC MPC-EM | 87 | 78 |
| 703 | B.SC MPCS | 143 | 136 |
| 706 | B.SC MSCS | 25 | 23 |
| 801 | B B A | 23 | 18 |
| 802 | BCOM-CA | 213 | 158 |
| | **Total** | **1012** | **851** |

Total Pass Percentage is 84%.

**SRBGNR TEAM:**

There are eighty one experienced teaching Staff, a Librarian, a Physical Director and Computer Instructors. Several faculty members received Best teacher Awards from the Government of Telangana, Andhra Pradesh and other organizations. The Administrative Officer and the twenty members of Non- Teaching Staff help in the maintenance and smooth functioning of the college. The overall academic, administrative and financial responsibility of the college is vested with the Principal.NCC, NSS, WEC, etc. Carried out various activities through out the year.

**HIGHLIGHTS OF THE AY 2021-2022:**

Emerging from the impact of Covid-19 was our key focus area. The pandemic threw new challenges for the education sector. But thanks to our dedicated talented and efficient teaching staff whose significant efforts helped to achieve the academic goals and aspirations. The teaching staff expertises were used to reshape and revise the teaching and learning methods and continue to disseminate quality education to the students in virtual environment. The institution conducted academic, curricular and co-curricular activities during the academic year 2021-2022. The following is the round-up of the events.

**II . Professional Development / Administrative Training Programs:**

| DATE | TITLE OF THE PROGRAMME | No. OF PARTICIPANTS |
|---|---|---|
| 25.06.2021 - 25.06.2021 | ENTREPRENEURSHIP MENTORING | 15 |
| 30.06.2021 - 30.06.2021 | HOW TO MAKE A START UP | 36 |
| 27.07.2021 - 27.07.2021 | BANKING SERVICES | 50 |
| 17.09.2021 - 17.09.2021 | MAINTENANCE OF AUTONOMOUS EXAMINATION RECORDS | 39 |
| 21.09.2021 - 26.09.2021 | Moodle LMS | 63 |
| 28.09.2021 - 28.09.2021 | ADMINISTRATIVE SKILLS | 25 |
| 13.11.2021 - 13.11.2021 | THE ART OF TRANSLATION | 38 |
| 15.11.2021 - 15.11.2021 | INTELLECTUAL PROPERTY RIGHTS | 75 |
| 29.12.2021 - 29.12.2021 | The Holistic Development Of Dalits - National Conference | 48 |
| 05.02.2022 - 05.02.2022 | RURAL ENTERPRISES - SKILL DEVELOPMENT FACILITIES | 71 |
| 19.02.2022 - 19.02.2022 | Prime Minister Employment Generation Programme (PMEGP) | 28 |
| 19.02.2022 - 19.02.2022 | EXPLORING RESEARCH METHODOLOGY | 59 |
| 24.03.2022 - 31.03.2022 | FDP on HTML | 68 |
| 24.04.2022 - 24.04.2022 | READERS WORKSHOP | 39 |
| 07.05.2022 - 07.05.2022 | REVISED ACCREDITATION FRAMEWORK | 78 |
| 16.05.2022 - 16.05.2022 | ONLINE EVALUATION SYSTEM | 76 |
| 14.06.2022 - 14.06.2022 | ACCREDITATION AND QUALITY ENHANCEMENT OF HEIs | 102 |
| 01.07.2022 - 01.07.2022 | Spoken Tutorials | 41 |
| 05.07.2022 - 05.07.2022 | FUNDAMENTALS OF RESEARCH METHODOLOGY | 52 |
| 08.07.2022 - 08.07.2022 | AWARENESS PROGRAMME ON BANKING SERVICES | 98 |
| 13.07.2022 - 13.07.2022 | INTELLECTUAL PROPERTY RIGHTS | 71 |
| 16.07.2022 - 16.07.2022 | ENGLISH - TELUGU TRANSLATION | 29 |
| 01.08.2022 - 01.08.2022 | N LIST | 46 |
| 11.08.2022 - 11.08.2022 | MILESTONES OF INDIAN NATIONAL MOVEMENT | 79 |
| 16.08.2022 | SOP and DVV | 47 |

102 teachers participated in FDP / PDP during the year.

B. INDUCTION PROGRAMME:

- For all the first year students, online **"Student Induction Programme"** was organized by IQAC.

**MOUS:**

The college has entered into 15 MoUs this AY.

**RESEARCH PUBLICATION / RESOURCE SPEAKER / RCS:**

The teaching faculty have contributed to more than 36 research articles in the leading Journals.

I end my annual report and express my deepest sense of gratitude acknowledging the sincere and whole hearted efforts of the SRBGNR GASC team for their valuable support extended in smooth running of the college and scaling it to dizzier heights.

Thank you one and all.






# సంపాదకుల మాట

2020-2021 విద్యా సంవత్సరానికి గాను స్పందన పేరిట కళాశాల వార్షిక సంచికను పునరుద్దరించి వెలువరించిన విషయం మీకు విదితమే.

ఈ ఏడాది కూడా ప్రిన్సిపాల్ గారి ప్రోత్సాహంతో సంపాదక బృందం స్పందన వార్షిక సంచికను ముందుకు తేవటానికి సంకల్పించుకుంది. గత ఏడాది తెలుగు విభాగం, కెమిస్ట్రీ, ఎకనామిక్స్ మరియు ఇంగ్లీష్ విభాగాలు జాతీయ స్థాయి సదస్సులను నిర్వహించాయి. ఆయా విభాగాలు కరోనా కాలంలోను తదనంతర కాలంలోను ఆన్‌లైన్ వెబినార్‌లు నిర్వహించాయి. ముఖ్యమైన తేదీలకు సంబంధించి సందర్భానుసారంగా విశేష కార్యక్రమాలు సముచిత రీతిలో నిర్వహించగలిగాయి.

లిటరరీ కమిటీ అవసరం మేరకు ఎన్నో కార్యక్రమాలను తలపెట్టి విజయవంతంగా పూర్తి చేయగలిగింది. ఎప్పటి లాగానే అన్ని విభాగాలు వాటి అధిపతులు, అధ్యాపక బృందం విద్యార్థులను వివిధ సాహిత్య, సాంస్కృతిక, విద్యైక విషయాలపై దృష్టి మరల్చి వారి సృజన శక్తులను వెలికి తీసేందుకు పరిశ్రమించింది. ఈ రెండేళ్లలో కమీషనర్ కళాశాల విద్య వారు, తెలంగాణ సాహిత్య అకాడమీ సంయుక్తంగా తలపెట్టిన మన ఊరు - మన చరిత్ర రచన కార్యక్రమంలో విశేషంగా విద్యార్థులు తమ తమ గ్రామాల గురించి ఎన్నో విషయాలు ప్రాజెక్టు రూపంలో సమర్పించగలిగారు. రాసే అలవాటు, మాట్లాడే అలవాటు పలు సందర్భాల్లో అవకాశాలు ఇవ్వటం ద్వారా విద్యార్థులకు పెరగుతుందని గుర్తించ గలిగాం. యధావిధిగా వ్యాసరచన, వక్తృత్వం, కవిత రచన లాంటి పోటీలు కాళోజీ జయంతి, కుందుర్తి శతజయంతి లాంటి సందర్భాల్లో నిర్వహించడం వల్ల రచనలలో మెరుగు కనబడుతున్నది.

విద్యార్థులకు ప్రత్యేకంగా శ్రద్ధగల అధ్యాపకులు అంశాలు ఇచ్చి వ్రాయించారు. తాము స్వయంగా కవితలు, ఇతర రచనలు చేశారు. ఈ ఏడాది సంచికలో గమనించినట్టైతే ఉర్దూ భాషకు సంబంధించిన కొన్ని రచనలు కనిపిస్తాయి. కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జాకీరుల్లా గారు ఉర్దూను ద్వితీయ భాషగా ప్రవేశ పెట్టడం ద్వారా ఆ భాష సంస్కృతి, సాహిత్య పరిమళాలను విద్యార్థులకు పరిచయం చేయగలిగారు. ఆంగ్ల , హిందీ విభాగాలు మిక్కిలి శ్రద్ధతో భాషపై పట్టును విద్యార్థులు సాధించేందుకు నూతన ఒరవడిలో బోధన మొదలు పెట్టారు. ఇక తెలుగు విభాగం సంగతి సరేసరి. ఎన్నో సృజనశీల అంశాలను విద్యార్థులకు బోధిస్తూ వస్తున్నది. భాషేతర విభాగాలలో అధ్యాపక బృందం సాహిత్య, సంస్కృతుల పట్ల విశేష అభిమానం గలవారు కావటం వల్ల కూడా పరిస్థితుల్లో ఎంతోకొంత మార్పు వస్తున్నది. వారందరికీ సంపాదక వర్గం వినమ్రంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నది.

స్పందన మరింత ప్రకాశవంతంగా తేజోభరితంగా ప్రయోజనపూరితంగా రాబోయే కాలంలో రూపుదిద్దుకుంటుందని ఆశిస్తున్నాము. ఇందులో తమ రచనలను అందజేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదములు

– సంపాదక బృందం



**డా॥ జె. అనూరాధ**
అసిస్టెంట్ ప్రొఫెసర్
తెలుగు విభాగం

# ఎందుకిలా ?

వైయక్తిక సమస్యా సాగరాన్ని ఈదే క్రమంలో
వ్యక్తికి సమూహ స్పృహ / పగటి కలే అవుతుంది.
జీవన పోరాట రంగాన, బ్రతుకును గెలవటమే లక్ష్యం
అంతఃశోధనకూ అరిషడ్వర్గ ఛేదనకూ / కాలం మిగలొద్దా !
కాలే కడుపుకు కాశ్మీరం కూడా / కాలుతున్న కాష్ఠమే గదా !
బ్రతుకు బరువుకు మోకాళ్ళ దాకా / సమస్యాపంకంలో కూరుకున్న బడుగు జీవికి...
ఆదర్శాలు ఆచరించే ఓర్పునిచ్చే దేవుడెవరు?
కుంచించుకున్న జీవితాన్ని కొంచెం జీతంతో
జీవితాంతం కొలుస్తూ కొలువు చేయటంతో సరి.
దేశభక్తి, దైవభక్తీ కూడా ఇక్కడ అప్పుడప్పుడూ
పట్టే పడిశం లాంటి అవసరార్ధ రుగ్మతలేమరి..
రాజకీయ జ్ఞానమంతా టి.వి. చర్చల దివ్యదృష్టి...
సామాజిక బాధ్యతంతా వాట్సాప్ సందేశాల కుంభవృష్టి
జీవన వైతరణి ఈదే నిరంతర ఈతగాడికి
సమాజపు మురుగు అసహ్యమెలా అవుతుంది?
సమస్యా మూలం జీవనమే అయిన చోట-
సంస్కర్తలు పుట్టేందుకు ఎంత ఎదురు చూడాలో...



**బి. దేవేందర్**
బి.కామ్ (సి.ఎ),
ఫస్ట్ ఇయర్, సెక్షన్-ఏ

# సంతోషం

సంతోషం సగం బలం. సంతోషం వలనే సగం బలం కలుగుతుంది. సంతోషం అనేది మాటలో చెప్పలేము. దాన్ని అనుభవించాలి. అలాగే ఒకరి సంతోషం వారి పెదవుల పై ఉన్న చిరునవ్వులో చూడవచ్చు. ఆ చిరునవ్వు మనసులో నుంచి వస్తే అదే నిజమయిన సంతోషం. ఎంత ఎక్కువ కాలం సంతోషంగా ఉంటామో... అంత ఎక్కువ కాలం బ్రతుకుతారట... అని ఒక పరిశోధనలో నిరూపించారు. బ్రతకడానికి మనకు డబ్బు అవసరం లేదు, కానీ సంతోషంగా ఉంటే డబ్బు దానంతట అదే వస్తుంది. సంతోషం అంటే వెలకట్టలేనిది. అది అందరికీ వస్తుంది. అది కొందరిలో గంట, రెండు గంటలు ఉంటుంది. మరికొందరిలో రోజంతా ఉంటుంది. కాని ఎవరికి సంతోషం శాశ్వతం కాదు. సంతోషం అందరిలో ఉంటుంది. అదే సంతోషం అని అర్థం కాని వారు ఆ సంతోషాన్ని అనుభవించలేరు.

సంతోషం అనేది ఊరకనే ఉంటే రాదు. అసలు సంతోషం అనేది హృదయ లోతుల నుండి వస్తుంది. అది మనం ఏదైనా సాధించినపుడు కావచ్చు లేదా ఏదైనా ఇష్టమైనది కొన్నప్పుడు కావచ్చు. అనుకున్నది నెరవేరినప్పుడు వచ్చిన వారిని చూసినపుడు లేదా నచ్చిన వారితో మాట్లాడినపుడు అవ్వచ్చు. నచ్చిన పాట విన్నప్పుడు వచ్చేది అయినా సంతోషమే. నిజమైన ప్రేమలో ఉన్నవారి ప్రేమ నెరవేరినపుడు వచ్చే భావన కూడా సంతోషమే. ఎవరూ చేయలేనిది చేసినపుడు వచ్చే గర్వమూ సంతోషమే. నచ్చిన వారితో గడిపిన సందర్భాలను గుర్తుతెచ్చుకున్నప్పుడు వచ్చే చిలిపి భావన కూడా సంతోషమే. ఆ సంతోషం చిన్న నాటి పనులు మరలా చూసినా వస్తుంది. మనల్ని ఇష్టపడని వారు కూడా మన గురించి గొప్పగా మాట్లాడుకుంటే వచ్చే గౌరవమైన భావన కూడా సంతోషమే. ఇష్టపడి చేసే ప్రతి పనిలోనూ మనకి సంతోషం వస్తుంది. నచ్చిన పని చేయడమే కాదు అది సాధించినా వచ్చే సంతోషం అనన్య మైనది. మనల్ని అర్థం చేసుకున్న వారు మన పక్కన ఉంటే వచ్చే సంతోషం స్వర్గానికి వెళ్ళినట్టుగా ఉంటుంది.

ఇప్పటి సమాజంలోని ప్రజలు సంతోషానికి దూరమవుతున్నారు. ఆ సంతోషమే వారి వద్దకు వచ్చినా వద్దు అనుకుంటూ ఆ సంతోషానికి దూరమవుతున్నారు. ఇప్పటి టెక్నాలజీ వలన ప్రతి మనిషీ తన జీవితంలో పనిలో, డబ్బు సంపాదించటంలో చాలా బీజీ బీజీగా ఉంటున్నారు. వారు వారి సమయాన్ని కుటుంబంతో అలాగే వారి బిడ్డలతో గడిపి సంతోషంగా ఉండటం లేదు. ఖాళీ ఉండే సమయంలో కూడా బీజీ బీజీ పనిలో మునిగిపోతున్నారు. ఆ బీజీ లైఫ్‌లో పడి ఎంతో అందమైన, ప్రశాంతమైన ప్రకృతిని కూడా ఆస్వాదించడం లేదు.

సంతోషాన్ని నిలుపుకోవడం చాలా సులువు. ఎంత కష్టపడినా చివరలో మనకు నచ్చిన పని చేస్తే చాలా సంతోషం వస్తుంది. డబ్బు కోసం పరుగులు తీయడం ఆపి అవసరానికి, అవసరాలకు సంపాదించాలి. నచ్చిన పనులు చేస్తూ ఉ ఒడాలి. అలాగే మన బిజీ జీవితంలో కొంత సమయం నచ్చిన దానికి, నచ్చిన వారికి అంటే ఎవరైతే మనల్ని సంతోష పెడతారో, మనం ఉంటే ఎవరైతే సంతోషంగా ఉంటారో వాళ్ళతో ఉండాలి.

మన సంతోషం అందరికీ పంచాలి. మన వల్ల మన వాళ్ళు సంతోషంగా ఉంటారు అంటే ఆ సంతోషాన్ని పంచడంలో వచ్చే సంతోషం మనకి ఒక స్వర్గానికి వెళ్ళినట్టుగా ఉంటుంది. మనల్ని ఎంతో ప్రేమించే మనవాళ్ళు మన కుటుంబంతో ఒక గంట కూర్చున్నా వాళ్ళు సంతోషంగా ఉంటారు. మనమూ సంతోషంగా ఉంటాము. బిజీ జీవితం వలన ఎవరూ వారి బిడ్డలతో గడపడం లేదు. అలా మన వాళ్ళలో మనకు నచ్చిన వాళ్ళతో మన పని తర్వాత ఒక పది నిమిషాల సమయం

వారికి ఇస్తే చాలా సంతోషంగా ఉంటారు. మనం కూడా సంతోషంగా ఉంటాము.

మనం మన జీవితంలో కోల్పోయేవి సంతోషం, కుటుంబం. ఇవి రెండూ మన బిజీ జీవితం వలన జరుగుతుంది. కనుక పది నిమిషాలు కుటుంబ సభ్యులకి, మనకు నచ్చిన వారికి, మనల్ని ఇష్టపడే వారికి ఇస్తే మనకు సంతోషం వస్తుంది. సంతోషం అంటే జీవశక్తి. ఆనందంగా ఉన్నదని అర్థం. మనకు మన జీవితంలో గెలుపు వలన సంతోషం వస్తుందో రాదో తెలియదు, కానీ సంతోషం వలన గెలుపు వస్తుంది.

# సమయం

సమయమే జీవితం, గెలుపు, ఓటమి

సమయంతోనే జీవితం, గెలుపోటములు ముడిపడి ఉంటాయి.

ఈ రోజు ఉపయోగించిన సమయం రేపటి నీ సమయాన్ని మార్చగలదు.

సమయాన్ని వృథా చేయడం అంటే జీవితాన్ని వృథా చేసుకున్నట్లే

సమయాన్ని ఉపయోగించే దాన్ని అనుగుణంగానే మనిషి జీవితం అర్థమవుతుంది.

సమయాన్ని వృథా చేయని వాళ్ళే వాళ్ళ జీవితంలో ఉన్నతంగా జీవిస్తారు.

సమయం విలువ తెలిసినవారు, వారి జీవితంలో సమయాన్ని వృథా చేయరు.

సమయ సద్వినియోగమే గెలుపు.

సమయ పాలనతో గెలుపు అనే పాదరసాన్ని జారవిడచకుండ ఉండవచ్చు, కానీ సమయాన్ని పట్టుకోలేము.

జీవితంలో మంచి సమయం కోసం ఎదురు చూడడం కాదు, ప్రతి సమయాన్ని మంచిగా మార్చుకోవాలి.

సమయానికి విలువ ఇచ్చినవారు అనుకున్నది సాధించగలరు.

అనుకున్నది చేయడం కోసం సమయాన్ని కుదుర్చుకోవడం కాదు, ఉన్న సమయాన్ని ఉపయోగించాలి.

ప్రాణం లేని సమయమే ప్రాణం ఉన్న మనిషిని నడిపిస్తుంది.

సమయ దుర్వినియోగం ఓటమి.

బాధ్యత అనే భావాన్ని గంట గంటకూ గుర్తు చేసేది సమయం.

సమయ పాలన నేర్పించేది సమయం.

ఒక సమయాన్ని ఎలా ఉపయోగించాలో తెలుసుకోగలిగితే, రేపు అనేది నీకు సొంతమవుతుంది.

సమయాన్ని నిందిస్తే నిన్ను నువ్వు మోసం చేసుకున్నట్లే

ఎంతో ఖర్చు పెట్టి గడియారం కొనగలం, కానీ గడిచిన సమయాన్ని కొనలేము.

సమయం పేద, ధనిక, పెద్ద, చిన్న అని చూడదు.

నీ కోసం ఆగదు.. నీవే సమయంతో నడవాలి.

**బి. దేవేందర్**
బి.కామ్ (సి.ఎ),
ఫస్ట్ ఇయర్, సెక్షన్-ఏ

# ప్రేమా...! ప్రతిష్ట ...!!

ఒక రాజ్యం (హంసల రాజ్యం) ఆ రాజ్యంలోని రాజు సిద్ధార్థుడు. ఆ రాజ్యంలోని రాజు మాటే ప్రక్కనే ఉన్న రెండు, మూడు రాజ్యాల వారు సమ్మతిస్తూ ఉంటారు. ఆ రాజుకు తన భార్య సునంద ఎప్పుడూ తోడు నీడగా ఉండేది. వారికి ఇద్దరు కూతుర్లు, ఒక వారసుడు. రాజు వారసుడు అర్జునుడు. అర్జునుడు కూడా రాజులాగానే చాలా తెలివైనవాడు, మంచోడు, వీరుడు, ధీరుడు.

రాజు మాటకు అందరూ ఏకీభవించడం. రాజుకు ఎంతో నమ్మకంగా ఉన్న ఇద్దరూ సామంతులకు నచ్చలేదు. వారిలో రాజుపై ఈర్ష్య, క్రోధం పెరిగి రాజుని నాశనం చేద్దాం అని అనుకునేవారు. రాజు సంపదను మొత్తం దోచుకునే వారు. అది రాజుకు తెలియదు. ఎప్పుడూ రాజుకు మంచి చేసే వారిలా వెంటనే ఉండడంతో వారిని రాజు ఎంతో నమ్మారు. అలాగే వారు వారి రహస్యాలను, అలాగే రాజ్యం గురించి ఏమైనా మాట్లాడాలి అనుకుంటే ఒక రహస్య ప్రాంతానికి వెళ్ళేవారు.

రాజ్య సంపదను దోచుకుంటున్నారు. అవి తెలుసుకున్న అర్జునుడు ఆ సామంతులు చేసే పని తన తండ్రికి చెప్పినా తన తండ్రికి ఆ సామంతుల మీద ఉన్న నమ్మకంతో చిన్న పిల్లవాడు అని అర్జునుని మాటలు వినేవాడు కాదు. అర్జునుడు ఎప్పటికప్పుడూ ఆ సామంతుల మీద ఒక కన్ను వేసి ఉంచేవాడు. ఆ సామంతులు ప్రతి రోజు రాత్రి వేళల్లో రహస్య ప్రాంతంలో సమావేశాలు వేసుకుంటున్నారు అని తెలుసుకున్న అర్జునుడు. ఆ రహస్య ప్రాంతాన్ని కనుగొనాలి అని అనుకుని విఫలమయ్యాడు.

ఒక రోజు ఆ సామంత రాజులు వారి రహస్య ప్రాంతానికి వెళుతూ దారి మధ్యలో ఒక చెరువు ప్రక్కన కూర్చుని తన రాజు గారి పరువు, ప్రతిష్టలు తన కూతుర్లకు చెడు చేయాలని మాట్లాడుకోవడం విన్న అర్జునుడు. తన తండ్రికి చెప్పినా వాళ్ళ మీద నమ్మకంతో నా మాట వినడం లేదు అని అర్జునుడు తన తల్లి అయిన సునందకు తన అక్క వివాహం చేద్దాం అని చెప్పాడు. ఆ మాట నచ్చిన సునంద సిద్ధార్థునికి చెప్పింది. వెంటనే సిద్ధార్థుడు స్వయంవరానికి ఏర్పాటు చేశాడు.

స్వయంవరానికి ఎన్నో రాజ్యాల నుండి ఎంతో మంది రాకుమారులు వచ్చారు. ప్రతి ఒక్క రాకుమారుడు ధీరుడు, వీరులు. ఇలా రాకుమారికి గొప్పవారు రావడం ఆ సామంతులకు నచ్చడం లేక విడిది గృహంలో ఉంచిన రాకుమారులను ఆ వివాహం చేసుకోవద్దని, ఆ రాకుమారులకు రాకుమారిపై ఎన్నో అబద్ధాలు చెప్పారు. కాని శివుడు నమ్మలేదు. వివాహం చేసుకున్నాడు. అలాగే అర్జునుడికి కూడా వివాహం జరిగింది. సామంతులు చాలా బాధపడ్డారు. జీర్ణించుకోలేక పోయారు.

ఆ అర్జునుని చెల్లి అయిన కాత్యాయని దేవేంద్రునుని ప్రేమించింది. ఆ దేవేంద్రునికి కూడా కాత్యాయని అంటే ఇష్టం. ఇరువురికి ఒకరిపై ఒకరికి విడలేని ప్రేమ ఏర్పడింది. వారి వివాహం దేవేంద్రుని కుటుంబ సభ్యులకు అంగీకారమే. కాని కాత్యాయని కుటుంబ సభ్యులకు నచ్చదని బాధపడేవారు.

కాత్యాయని అలాగే దేవేంద్రులు ఇరువురి ప్రేమ విషయం సామంత రాజులకు తెలిసింది. రాజుకు ఉన్న పరువు, ప్రతిష్టలను దెబ్బ తీద్దాం అని అనుకున్నారు. వారి రహస్య ప్రాంతానికి వెళ్ళారు.

అర్జునుడు వారి వెనుకనే వెళ్ళి వారి రహస్య ప్రాంతాన్ని తెలుసుకుంటాడు. అలాగే ఆ రోజు వారు మాట్లాడుకున్న మాటలు విన్న అర్జునుడు. కాత్యాయని పై ఎంతో కోపంతో రాకుమారుడైన దేవేంద్రుడిని చంపేయాలి అనేలా ఎంతో

కోపంతో వెళ్తుండగా దారిలో దేవేంద్రుడు, కాత్యాయని కలిసి ఉండడం అర్జునునికి కనిపించింది. వారి నిశ్చలమైన ప్రేమ చూసిన అర్జునుడు ఎంతో సంతోషించాడు. అలాగే ఆ సామంత రాజులు ఉండే ప్రదేశానికి తన తండ్రిని తీసుకుని రావాలని తిరిగి అర్జునుడు తన రాజ్యానికి వెళ్ళతాడు.

సిద్ధార్థుడు, అర్జునుడు కలిసి ఆ సామంత రాజులు ఉన్న ప్రదేశానికి వెళ్ళారు. ఆ సామంతులు అప్పుడు మరుసటి రోజున జరిగే రాజ్యసభలో రాజు చిన్న కూతురు కాత్యాయని ప్రేమ విషయంలో సభలోనే చెప్పి రాజు పరువు, ప్రతిష్టలను తీద్దాం అని అనుకుంటారు. ఆ మాటలు విని మహారాజు అక్కడ నుండి తిరిగి వెళ్ళిపోతారు. వెళ్ళుతూ.. వెళ్ళుతూ దారిలో కాత్యాయని, దేవేంద్రులను చూసి చాలా కోపగించుకున్నారు. ఆ కోపాన్ని చూసిన అర్జునుడు తన చెల్లి నిజమైన ప్రేమను తన తండ్రికి వివరంగా చెప్పాడు. ఆ నిజమైన ప్రేమకు సిద్ధార్థుడు ఆనందించి, రాజ్యానికి తిరిగి వెళ్ళాడు.

మరుసటి రోజు రాజ్యసభలోకి సామంత రాజులు వచ్చారు. రాజు సభలోకి వచ్చాడు. సామంత రాజులు కాత్యాయని విషయం చెబుదాం అని పైకి లేచారు. మహారాజు వెంటనే పైకి లేచి కాత్యాయని వివాహం గురించి చెప్పాడు. తన చిన్న కూతురు అయిన కాత్యాయనికి దేవేంద్రునితో వివాహం జరుగుతుందని చెప్పారు. అలాగే రాజుగా అర్జునునికి పట్టాభిషేకం గురించి చెప్పారు. అలాగే రాజ్యద్రోహులైన ఆ సామంత రాజులను కారాగారంలో బంధించి వారి స్థానాలలో కొత్తవారిని నియమించారు. నిర్మలమైన ఆ ప్రేమ గెలిచింది. రాజ్యంలో ఉన్న దుర్మార్గం దూరమైంది. ఆ రాజ్యం, ఆ ప్రేమ జంట ఆనందంగా ఉంది.




**టి. లత**

బి.ఏ. (హెచ్ఇపి)

ఫస్ట్ ఇయర్


# పర్యావరణం గురించి

పర్యావరణం అంటే పరిరక్షణ. ప్రకృతి, పచ్చదనం. మన చుట్టూ ఉన్న ప్రకృతిని మన ఇంటిని కూడా పరిరక్షణ చేసుకోవాలి. మనం మన ప్రకృతిని మంచిగా ఉంచుకుంటేనే మన ఆరోగ్యం కూడా బాగుంటుంది. కాలుష్యం వల్ల మా దేశం కాలుష్య వనం అవుతుంది. అందుకే మనం కాలుష్యం చేయడం మానేయాలి. కాలుష్యం వల్ల నీరు, గాలి, ఆకాశం పొల్యూషన్ జరుగుతుంది. దాని వల్ల లేని పోని రోగాలు వస్తున్నాయి. అందుకే కాలుష్యం చేయడం మానేయండి. కాలుష్యం వల్ల నీరు చెడిపోవడం జరుగుతుంది. అందుకే కాలుష్యం చేయకూడదు. నేను ఎప్పుడు నా చుట్టుపక్కల ఉన్న పర్యావరణాన్ని కాపాడుకుంటాను. ఇది నా హామీ.

**జి. భువనేశ్వరి**
బి.కామ్ (సిఎ),
ఫస్ట్ ఇయర్, సెక్షన్–బి

# బాధ

బాధ అది ఒక భావన. అది ఎవరూ బయటకు చూపించాలి అని అనుకోరు. సంతోషం కూడా ఒక రకమైన బాధే. బాధలంటూ లేక పోవటమూ బాధే. బాధ నుంచి విముక్తి పొందాలనుకుంటాం మనం. మన బాధ నుంచి విముక్తిని పొందగలం కానీ మానవాళి మొత్తం బాధల నుంచి విముక్తి కావాలంటే పీడన, ఆధిపత్యం, హింస, అసమానత, ఆర్థిక హెచ్చుతగ్గులు లేకుండా ఉండాలి. బాధ వలనే మనలో ఉన్న ఆత్మస్థైర్యం తగ్గుతుంది. బాధనే మనలోని బలహీనత ఎంత ఎక్కువగా బాధపడతాయే, అంత తక్కువ కాలమే బ్రతుకుతాము. డబ్బు, బాధ రెండూ ఒకటే. డబ్బు వలనే బాధ కలుగుతుంది. సంతోషంలానే బాధ కూడా శాశ్వతం కాదు.

బాధ అనేది మనసు చివరి అంచుకు తగిలిన దెబ్బలాంటింది. అది మానడం చాలా కష్టం. మనిషి తన జీవిత కాలంలో సంతోషం కన్నా బాధనే ఎక్కువగా భరించి ఉంటాడు. ఎందుకంటే నచ్చనిది చేసినపుడు వచ్చే కోపం, కోపం వలన వచ్చేది బాధ. ప్రేమ ఆప్యాయత దొరకనపుడు వచ్చేది బాధ. అందరినీ మనం అర్థం చేసుకుంటాము. కాని మనల్ని ఎవరూ అర్థం చేసుకోవడం లేదు అనే బాధ. మన సంతోషం చూసి ఒకరు ఏడిస్తే అదీ బాధే. ఏడ్చినప్పుడు పక్కన ఓదార్చడానికి ఎవరూ లేనపుడు వచ్చేది బాధే. ప్రేమను కోల్పోయినపుడు వచ్చేది బాధ. అనారోగ్యంగా ఉంటే బాధ కలుగుతుంది. అలానే బాధగా ఉంటే అనారోగ్యం వస్తుంది. నచ్చిన దానికి, నచ్చినవారికి దూరంగా ఉండటం కూడా బాధే. ఏదో జరిగిపోతుంది అనే భయమే బాధ. ప్రస్తుతం కాలంలో ఒకరికి పై ఒకరికి ప్రేమ కన్నా ద్వేషం, ఈర్ష్య, అసూయలు ఎక్కువగా ఉంటాయి. ఒకరిని నాశనం చేస్తే, నాశనం చేసిన వారికి వచ్చేది ఆనందం. అది శాశ్వతం కాదు. కాని నాశనం అయిన వారు పడేది బాధ. అది శాశ్వతం కాదు.

సంతోషం చెబితే బాగుంటుంది. కానీ, బాధని చెప్పకూడదు. ఏ బాధ అయినా మనలోనే దాచుకోవాలి. ఆ బాధను ఒకరు పోగొట్టగలరు అని అనిపిస్తే వారికి చెప్పడంలో తప్పులేదు. కానీ అందరికీ చెప్పి వారిలో చులకన అవ్వడం లేదా వారిని బాధ పెట్టడం వలన మనకు ఇంకా బాధను కలుగ చేస్తుంది. అందరి సంతోషం మన సంతోషం అవ్వాలి. మన ఆనందాన్ని చెప్పి అందరినీ ఆనందించేలా చేయాలి. ఒకరి బాధను మన బాధగా మార్చుకుని వారిని ఆనందిచేలా చేస్తాము. కానీ మన బాధ ఎవ్వరికీ చెప్పము. మన బాధ అందరి బాధ అవ్వకూడదు.

బాధగా ఉంటే ఆ బాధ అలాగే ఉంటుంది. బాధను కూడా సంతోషంగా మార్చుకోవచ్చు. బాధగా ఉన్నప్పుడు మౌనంగా ఉండాలి. ఆ బాధను దూరం చేసుకునే మార్గాన్ని వెతకాలి. బాధగా ఉన్నప్పుడు మన కంటూ దగ్గర అనుకున్న వారితో ఉంటే ఆ బాధ ఆనందంగా మారుతుంది. బాధ నుండి దూరం చేసే వారు మన వద్ద ఉండడం కూడా ఒక ఆనందమే. నచ్చిన ప్రదేశం, నచ్చిన పని, నచ్చిన వారి వలనే మన బాధ పోయి, మనకు ఆనందం వస్తుంది.

బాధ విలువ తెలిసిన వారికి జీవితంలో పైకి రావాలి అంటే బాధ ఒక వారధిగా ఉంటుంది. ఎన్నో బాధలు పడితే కాని, ఒక తల్లి ఒక బిడ్డకు జన్మనివ్వదు. అలానే బాధ తరువాత ఆ బిడ్డను ఒడిలో పెట్టుకుని ఎంతో సంతోషంగా ఆనందంగా ఉంటుంది. ఇలానే బాధ సంతోషానికి మూలం. కనుక బాధకు భయపడవద్దు. సంతోషమే శాశ్వతం అనుకోకు, బాధ శాశ్వతం అని భావించకు. నీకై ఉన్న వారి వలన సంతోషం వస్తుంది. వారిని దూరం చేసుకోకు, బాధను ప్రేమిస్తే అదే నీకు గెలుపును, సంతోషాన్ని తీసుకుని వస్తుంది.

**జి. భువనేశ్వరి**
బి.కామ్ (సిఎ),
ఫస్ట్ ఇయర్, సెక్షన్-బి

# మౌనం

మాటలు లేని నిశ్శబ్ధం మౌనం.
జీవిత పరమార్థం దాగి ఉన్నది మౌనంలోనే
మౌనం అర్ధాంగీకారం
మనకు నచ్చిన వారి వద్ద పడే సిగ్గు కనపడేది మౌనంలోనే
ఇష్టపడినది దొరికినప్పుడు వచ్చే ఆనందం చూపించేది మౌనంతోనే
కోపం, ప్రేమ కూడా చూపించేది మౌనంలోనే
మోసపోయినపుడు వచ్చే బాధ మౌనంగానే ఉంటుంది
ప్రేమించిన వారికి ప్రేమ తెలుపడంలోనూ మౌనమే దాగి ఉంది
అనుకోనిది జరిగినపుడు వచ్చే ఆశ్చర్యం కూడా మౌనంగానే ఉంటుంది.
జీవితాన్ని సాధించాలి అంటే మౌనం ప్రధానం.
ఒక్క మౌనం వలనే మానవుడు ఋషి, మునిలా మారుతాడు.
గాంధీ, వినోభా వారి జీవితంలో కొంత భాగం మౌనంగానే ఉన్నారు.
మౌనం వలన ఆత్మ నియంత్రితమవుతుంది, మంచి ఆలోచనలు వస్తాయి.
మనసు నియంత్రణే మౌనం
'ఊరకున్నంత ఉత్తమం లేదు' పాత సామెతే కాని అర్థం నిత్యనూతనం.
ఈర్ష్య, క్రోధం, స్వార్థం మాట అయితే ఏకాగ్రత, మంచితనం సంతోషం మౌనం
మనసు ఎక్కడ ఆగితే మౌనం అక్కడ మొదలవుతుంది
మౌనం కన్నా ఉత్తమమైన భాష లేదు
మనసు అంటే మాట, ఆత్మ అంటే మౌనం.



**సమస్త తప్పిదాలకు కారణం మనసు..**
**దాన్ని సరిగా ఉంచుకుంటే ఎప్పటికి తప్పులు చేయవు.**
**- గౌతమ బుద్ధుడు**



**బాలసాని అభిలాష్**
బి.కామ్ (బిజినెస్ అనాలసిస్)

# భారత రాజ్యాంగ నిర్మాత



డా. భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్ (14 ఏప్రిల్ 1891 – 6 డిసెంబర్ 1956). ఒక భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త. అంటరాని దళిత బౌద్ధ ఉద్యమాన్ని ప్రేరేపించాడు మరియు అంటరాని వారి (దళితుల) పట్ల సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. మహిళలు మరియు కార్మిక హక్కులకు కూడా మద్ధతు ఇచ్చాడు. అతను స్వతంత్ర భారత దేశపు మొదటి న్యాయమంత్రి. భారత రాజ్యాంగం యొక్క ప్రధాన వాస్తుశిల్పి మరియు భారత రిపబ్లిక్ వ్యవస్థాపకుడు.

అతను బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రసిద్ధి చెందాడు. భీమ్‌రావు అంబేద్కర్‌ను అతని అనుచరులు ప్రేమతో బాబాసాహెబ్ అని పిలిచారు. ఎందుకంటే వారు అతనిని తమ తండ్రిగా భావించారు.

సమాజంలోని ఉన్నత వర్గ ప్రజలు పేదలు మరియు అణగారిన వారిపై తీవ్రమైన దారుణాలకు, దోపిడికి పాల్పడుతున్న సమయంలో భారతదేశంలో జన్మించిన వ్యక్తి యొక్క కథ ఇది. సమాజంలో తనపై ద్వేషం, అవమానం మరియు నిందలు ఉన్నప్పటికి అతను అలాంటి పరిస్థితుల్లో ఉత్తమ విద్యను పొందాడు. ఈ కారణంగా అతను భారత రాజ్యాంగాన్ని సృష్టించాడు.

1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్‌లోని 'మౌ' గ్రామంలో తన తండ్రి రాంజీ మలోజీ సత్పాల్ మరియు తల్లి భీమాబాయి 14వ బిడ్డగా జన్మించాడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్.

అతని తండ్రి రాంజీ బ్రిటీష్ సైన్యంలోని మౌ కంటోన్మెంట్‌లో సైనికుడు. ఈ కుటుంబం మహర్ (దళిత) కులానికి చెందినది. ప్రజలు వారిని తక్కువ తరగతికి చెందిన వారిగా నమ్ముతారు. వారి కుటుంబం మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలోని అంబవాడి గ్రామానికి చెందిన మరాఠీలు. సైన్యంలో పనిచేస్తున్నప్పుడు డాక్టర్ అంబేద్కర్ తండ్రి సుబేదార్ అయ్యారు. అతను ఎల్లప్పుడూ తన పిల్లల చదువు కోసం పట్టుబట్టారు. కొన్ని రోజుల తరువాత అతని తండ్రి సైన్యం నుండి రిటైర్ అయ్యాడు. అతను తన కుటుంబంతో సతారాకు వెళ్ళాడు. కొన్ని రోజుల తరువాత అంబేద్కర్ తల్లి భీమాభాయి అనారోగ్యం కారణంగా మరణించారు. అంబేద్కర్ సహా 14 మంది తోబుట్టువులను అత్తమామలు చూసుకున్నారు. వైద్యులు కూడా అంటరాని వారిని తాకకుండా చికిత్స చేసేవారు. ఈ కారణంగా అంబేద్కర్ యొక్క 14 మంది తోబుట్టువులలో ఎనిమిది మంది సోదరులు మరియు ఇద్దరు సోదరీమణులు మరణించగా మిగిలినది ముగ్గురు మాత్రమే.

చుట్టుప్రక్కల ఉన్న హిందువుల పిల్లలు పాఠశాలకు వెళ్ళేవారు. అతను కూడా పాఠశాలకి వెళ్ళవలసి ఉందని తన తండ్రికి పట్టుబట్టాడు. కాని అంటరానివాడు కావడం వల్ల ప్రవేశం పొందడం అంత సులభం కాదు. ఇక్కడ పాఠశాలలో బలవంతంగా అతని తండ్రి ఒక బ్రిటీష్ సైనిక అధికారి వద్దకు వెళ్ళి తన జీవితమంతా ప్రభుత్వానికి సేవ చేశానని

వేడుకున్నాడు. దానికి బదులుగా తన పిల్లలను కూడా పాఠశాలలో చేర్పించాలని అడిగాడు.

ఆ అధికారి సహాయంతో పిల్లలకు ఒక పాఠశాలలో ప్రవేశం లభించింది. కాని ఇక్కడ అంబేద్కర్ అంటరానితనం వల్ల చేదు అనుభావాలు ఉన్నాయి. వాటిని అతను జీవితకాలం మరిచిపోలేడు. అంబేద్కర్ పాఠశాలకు వెళ్ళేవారు. కాని దళిత పిల్లలను తరగతి బయట కూర్చోబెట్టారు. ఉపాధ్యాయులు వారి పట్ల శ్రద్ధ చూపలేదు. అంబేద్కర్‌ని కూడా తాకలేదు.

దాహం వేసినా పాఠశాల ప్యూన్ దూరం నుండి నీరు పోసేవాడు. అతను కుండను తాకడానికి మరియు గ్లాసు నుండి నీరు త్రాగడానికి అనుమతించనందున అతను చేతులతో త్రాగేవాడు. ప్యూన్ రాకపోయిన రోజున, అంబేద్కర్ దాహంతో రోజంతా ఉండేవాడు.

పాఠశాలకు వెళ్లేటప్పుడు భీమ్‌రావు దగ్గరలో ఉన్న బావిలో నీళ్ళు తాగాడు. కొంత మంది బ్రాహ్మణులు ఆయన ఇలా చేయడం చూశారు . అప్పుడు మొదటి రోజు భీమ్‌ని ఆ బావి దగ్గర పట్టుకొని చెప్పులతో తీవ్రంగా కొట్టారు. ఒకసారి అతను  క్షౌరశాల వద్దకు వెళ్ళినపుడు, అతడు మహర్ (దళిత) కులానికి చెందినవాడు అని మంగలికి తెలిసి అక్కడి నుండి వెళ్ళగొట్టారు. ఈ సంఘటనలు భీమ్ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. అతని కళ్ళు కన్నీళ్ళతో నిండిపోయాయి. అతని సోదరి ఇంట్లోనే జుట్టు కత్తిరించింది.

భీమ్ చాలా గర్వించే అబ్బాయి. అతను తన కాళ్ళ మీద నిలబడాలని అనుకున్నాడు. కుటుంబం యొక్క ఆర్థిక స్థితిలో కొంత మెరుగుదల ఉంటుంది. సతారాకు వెళ్ళే అబ్బాయిలకు ముంబైలో పని లభిస్తుందని భీమ్ విన్నాడు. కాబట్టి వారు ముంబైకి పని కోసం మెయిల్‌లో వెళ్ళటానికి అతనికి చార్జీలు లేవు. భీమ్ తన అత్త వ్యాలెట్ నుండి డబ్బులు దొంగిలించి ముంబై వెళ్ళడానికి ఒక ప్రణాళిక చేశాడు. భీమ్ వరుసగా మూడు రాత్రులు డబ్బు దొంగిలించడానికి ప్రయత్నించాడు. అది అతని అత్త నడుముతో ముడిపడి ఉంది, విజయం సాధించలేదు, నిరంతరం ప్రయత్నించిన తరువాత, నాల్గవ రాత్రి అతను డబ్బు దొంగిలించగలిగాడు. కాని అతను నిరాశకు గురయ్యాడు. ఎందుకంటే అది కేవలం సగం డబ్బే. అతను ముంబైలో ఉండలేదు. దీని తరువాత, అతను తన జీవితమంతా మార్చిన కొత్త ప్రణాళికను రూపొందించాడు. అతను చదువుకోవాలని, తన కుటుంబానికి ఉపాధి పొందాలని మరియు తనలోని చెడు అలవాట్లన్నింటిని వదులుకోవాలని నిర్ణయించుకున్నాడు.

తన సుబేదార్ తండ్రి పదవీ విరమణ చేసి ఉద్యోగం కోసం ముంబైలో స్థిరపడిన రిస్మేట్ కూడా భీమ్‌కు మద్ధతు ఇచ్చాడు. అతను అదే మరాఠా పాఠశాలలో బిఎలో చేరాడు. తన తండ్రి పర్యవేక్షణలో చదువుకున్నాడు. తన చదువుతో పాటు మరెన్నో గ్రంథాలు, పుస్తకాలు చదవడం మొదలుపెట్టాడు. ఈ అలవాటు కారణంగా పుస్తకాలు సేకరించడం, చదవడం అంటే చాలా  ఇష్టం. కాని అతని అభిరుచి వల్ల తన తండ్రికి చాలా ఖర్చు పెరిగినది. కాని భీమ్ చదవడం, రాయడం ద్వారా మంచి మనిషి కావాలని కోరుకున్నాడు. డబ్బు ఖర్చు చేసి భీమ్‌ను ముంబైలోని ఎల్ఫెన్ స్టోన్ హైస్కూల్‌కు పంపారు. కాని అక్కడ కూడా అంటరానితనం అతనిని వెంబడించడం ఆపలేదు. ఒకసారి ఉపాధ్యాయుడు క్లాసులో గణిత ప్రశ్నను పరిష్కరించమని కోరాడు. భీమ్ క్లాసులో బోర్డు వైపు వెళ్ళగానే ఉన్నత కుల హిందూ పిల్లలు సర్... భీమ్ అంటరానివాడు అని అరిచారు. అసలు అతన్ని అపండి. ఏదేమైనా ప్రతి ప్రశ్నను సెకన్లలో పరిష్కరించగలగడం ఉ పాధ్యాయులందరినీ ఆశ్చర్యపరిచాడు.

అతను ఉన్నత పాఠశాలలో ఉత్తీర్ణుడయ్యాడు. 16 సంవత్సరాల వయస్సులో అతడు 9 సంవత్సరాల వయస్సులో ఉన్న రమాబాయిని వివాహం చేసుకున్నాడు. కాలేజీ చదువుల కోసం ఎల్ఫెన్ స్టోన్ కాలేజ్‌లో ప్రవేశం పొందాడు. తన అధ్యయన సమయంలో, భీమ్ ఒక గురువు కేలుస్కర్‌ను కలిశారు. భీమ్ తన మొదటి సమావేశంతో, నేను అంటరానివాడిని, దయచేసి నా నుండి దూరంగా ఉండండి అని చెప్పాడు. అతని పాపము చేయని శైలి మరియు అధ్యయనాల పట్ల ఉన్న మక్కువ కేలుస్కర్‌ను బాగా ఆకట్టుకున్నాయి.

అతను భీమ్‌ను బరోడా విద్యా ప్రేమికుడు మహారాజ్ సంబాజే గైక్వాడ్ వద్దకు తీసుకువెళ్ళాడు. మహారాజా ముంబైకి వచ్చినప్పుడు ఒక సమావేశంలో ఉన్నారు. అక్కడ భీమ్‌రావును కొన్ని ప్రశ్నలు అడిగారు. భీమ్ చాలా బాగా సమాధానం ఇచ్చాడు. కొన్నింటి తరువాత బరోడా మహారాజా నిర్ణయించుకున్నాడు. కొంతమంది విద్యార్థులను కొలంబియా విశ్వవిద్యాలయం అమెరికాకు పంపండి. భీమ్‌రావ్ మహారాజ్‌ను కలిశారు. భీమ్ ఇంగ్లీష్ మాట్లాడటం ద్వారా అతన్ని మోహింపజేశారు. ప్రభావితం కావడానికి అతను యు.ఎస్. చదివే స్కాలర్‌షిప్‌లను ఇచ్చే బి.ఆర్.తో నలుగురు అబ్బాయిలను పంపాడు. నాలుగు సంవత్సరాల తరువాత, అతను తిరిగి భారతదేశానికి వచ్చి బరోడా మహారాజా వద్ద సైనిక కార్యదర్శిగా పని చేయడం ప్రారంభించాడు. కాని మహర్ (దళిత) కుల బాలుడిని ఆర్మీ అధికారిగా నియమించడం ఇతర అధికారులు ఇష్టపడలేదు. కొద్ది రోజుల తరువాత అతను ఉద్యోగాన్ని వదిలి 1919లో లండన్‌కు వెళ్లాడు. అక్కడ కృషితో అతను ఎమ్మెస్సీ, బిఎస్సీ మరియు బారిస్టర్ డిగ్రీ సంపాదించాడు.

1923లో భారతదేశానికి తిరిగి వచ్చి దళితులను ఎంత ఘోరంగా దోపిడికి గురిచేస్తున్నారో చూసి న్యాయవాది వృత్తిని ప్రారంభించాడు. అప్పటి నుండి అంటతానితనాన్ని నిర్మూలించడానికి తన జీవితాన్ని అంకితం చేశాడు. ముస్లింలు మరియు అభ్యాసకుల వేర్వేరు ఓట్ల దృష్ట్యా దళితులకు ప్రత్యేక ఓటింగ్ కావాలని ఆయన డిమాండ్ చేశారు. గాంధీజీ కారణంగా ఆయన తన డిమాండ్లను ఉపసంహరించుకున్నాడు. భీమ్‌రావ్ అంబేద్కర్ ఒక తత్వవేత్త మరియు గొప్ప నాయకుడు శతాబ్దాలుగా సమాజంలో అణచివేయబడిన అణగారిన మరియు అంటరాని ప్రజల కోసం పోరాడటమే కాదు, సోదర భావాలతో నిండి భారతదేశాన్ని రాజ్యాంగంలో కట్టబెట్టడం కూడా చేసింది. స్వాతంత్రం సమయంలో భారత నాయకులు స్వతంత్రం మరియు కొత్త రాజ్యాంగం గురించి మాట్లాడుతున్నప్పుడు, బ్రిటన్ ప్రధాని ఎక్కడ ఉన్నారు. భారత దేశం ఎన్ని వైవిధ్యాలను కలిగి ఉందో చట్టాన్ని రూపొందించి, చరిత్ర సాక్షిగా అంబేద్కర్ తక్కువ సమయంలో భారతదేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని ఇచ్చారు.

దీని తరువాత 1950లో బౌద్ధ సమావేశంలో అంబేద్కర్ భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత అతను హిందూ మతాన్ని త్యాజించి, బౌద్ధమతం యొక్క దీక్షను 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో తన మిలియన్ల మంది అనుచరులతో స్వీకరించాడు. డాక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ జీవితం చాలా కాలం గొప్పగా ఉండాలి. స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదర భావాన్ని బోధించే మతాన్ని నేను నమ్ముతున్నాను అన్నారు. అంబేద్కర్ హిందువులలో కులాలను అభ్యసించారు. దాదాపు రెండు నెలల తీవ్ర అనారోగ్యంతో 1956 డిసెంబర్ 6న చివరి శ్వాస విడిచారు.

స్నేహితులు మరియు అంబేద్కర్ మరణించిన చాలా సంవత్సరాల తరువాత, ఒక కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. దీని నాయకులు తమను తాము భారతరత్నగా ప్రకటించుకున్నారు. కాని భారత్‌లో నిజమైన రత్నం డాక్టర్ అంబేద్కర్ అని, ఆయనకు భారతరత్న లభించింది మాత్రం విపి సింగ్ ప్రభుత్వం వచ్చిన తరువాత 1988లో ప్రకటించారు.

**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ముఖ్య విషయాలు:**

1. బాల్యములో అంబేద్కర్ ఎదుర్కొన్న అంటరానితనం 2. విద్యాభ్యాసం – ఉద్యోగం – కుల వివక్ష (1912) 3. దళిత మహాసభ (1927) 4. పరిష్కారం 5. దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలపై గాంధీ వర్సెస్ అంబేద్కర్ పూనా ఒప్పందం. 6. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా – మంత్రివర్గ సభ్యుడిగా అంబేద్కర్. 7. బౌద్ధమును స్వీకరించుట 8. చదువు: ఎల్.ఎల్.డి. (కొలంబియా విశ్వవిద్యాలయం), బారిస్టర్ ఎట్ లా (గ్రేస్ ఇన్ లండన్), బి.ఏ., (రాజు విశ్వ విద్యాలయం), ఎం.ఏ., (కొలంబియా విశ్వవిద్యాలయం), ఎమ్మెస్సీ., (లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్), పిహెచ్‌డి., (కొలంబియా విశ్వవిద్యాలయం), డిఎస్సీ (లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్).



**బి. డానియేల్**
ఎంపిసిఎస్
సెకండ్ ఇయర్

# రామయ్య ఔదార్యం

అనగనగా ఒక సింహాద్రిపురం గ్రామం ఉండేది. ఆ గ్రామంలో రామయ్య, సోమయ్య, భీమయ్య అనే ముగ్గురు స్నేహితులు ఉండేవారు. వీళ్ల ముగ్గురు స్నేహం చూసి ఆ ఊరంతా సంబరపడేది. వీళ్ళు చిన్నప్పటి నుంచి ఒకే దగ్గర చదువుకున్నారు. అయితే కాలక్రమేణ సోమయ్య, భీమయ్య వాళ్ల చదువుల విషయమై పట్టణం వెళ్లి స్థిరపడ్డారు. రామయ్య, మాత్రం వాళ్ల యొక్క ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని మరియు వాళ్ల ఊరి మీద ఉన్న ప్రేమతో ఆ యొక్క సింహాద్రిపురం అనే గ్రామాన్ని విడువలేకపోయాడు. అదే ఊరిలో ఉంటూ చిరువ్యాపారం చేసుకుంటూ జీవించసాగాడు. అయితే కొద్ది రోజులు గడిచాక రామయ్య వాళ్ల తండ్రి అనారోగ్యం పాలై మరణించాడు. వాళ్ల తండ్రి వ్యవసాయకుడు కావడంతో ఆ బాధ్యత అంతా రామయ్య మీద పడటంతో చేసేది ఏమి లేక అటు వ్యవసాయం ఇటు చిరువ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజుల తరువాత రెండూ చూసుకోవటం ఇబ్బంది కావటంలో తను చేస్తున్న చిరు వ్యాపారం మానివేసి సంపూర్తిగా వ్యవసాయం వైపు తిరిగాడు. రామయ్య ఎండనక, వాననక, చలిఅనక రాత్రి పగలు ఎంతో కష్టపడి వ్యవసాయం చేసేవాడు . కాని ఎంత కష్టపడినా తగిన ప్రతిఫలం ఉండేది కాదు. వాళ్ల యొక్క స్నేహితులు మాత్రం పెద్ద పెద్ద భవనాల్లో ఏసిల క్రింద కూర్చోని మంచిగా ఉద్యోగం చేసేవారు. వాళ్ళకి ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదు.

సోమయ్య, భీమయ్యకు కొంత డబ్బు కనబడగానే రామయ్య వాళ్లకి చులకనగా కనబడ్డాడు ఎందుకు అంటే? రామయ్య చేసేది వ్యవసాయం కాబట్టి? ఎప్పుడు చూసినా నా మట్టి, నా భూమి అని అంటావు. మాతో రమ్మంటే రావు అని, ఆ భూమిలో ఏముంది రా మట్టి తప్ప అని చెప్పుకుంటు నవ్వారు ఇద్దరు స్నేహితులు. రామయ్య మాత్రం అవి ఏమి పట్టించుకోకుండా వాళ్ల నాన్న చనిపోతూ "ఆరె బిడ్డా మనం నమ్ముకున్న ఈ భూతల్లి మనల్ని ఎప్పుడు మోసం చేయదురా" అన్న మాట గుర్తుకొచ్చింది. రామయ్య మనుసులో ఇలా అనుకొన్నాడు? వ్యవసాయం అంటే ఏమిటో ఏదో ఒకరోజు వీళ్లకి తెలుస్తుంది అని అనుకొని వెళ్లాడు. అప్పటికే రామయ్యకు వివాహం జరగడం అతని కుటుంబ పోషణ మరింత దారుణంగా తయారయ్యింది. రామయ్యకు ఏమి చెయ్యాలో అర్థం కాకా, అయోమయంలో పడిపోయాడు రామయ్య ?

కరోనా మహమ్మారి మన దేశంలో మొదలయ్యింది. లాక్‌డౌన్ ఉన్నప్పటికీ కొన్ని సడలింపులు ఇవ్వడంతో కొంత మేర అందరు ఉద్యోగాలు ఎవరి పనులు వాళ్లు చేసుకుంటున్నారు. వ్యవసాయానికి ఎటువంటి సడలింపులు ఇవ్వక పోవ డంతో రామయ్య ప్రశాంతంగా వ్యవసాయం చేయటం మొదలుపెట్టాడు. కరోనా వ్యాప్తితో సింహాద్రిపురం గ్రామానికి పూర్తి గా లాక్‌డౌన్ విధించారు. వ్యవసాయానికి మాత్రం ఎటువంటి సడలింపులు ఇవ్వక పోవడంతో రామయ్య కొంత మేర హర్షం వ్యక్తం చేసినప్పటికి మనసులో ఇలా బాధపడుతున్నాడు ఏమని అంటే? మా గ్రామంలో రోజు కూలికి వెళితేనే పూట గడవని పరిస్థితి. సంపూర్తిగా లాక్‌డౌన్ విధించడంతో వాళ్లు ఎలా బ్రతికేది అని ఒక రైతు మాత్రమే ఆలోచించాడు. అలా ఆలోచించి ఇలా అనుకుంటుంటాడు.

నేను నా గ్రామంలో లాక్‌డౌన్ ఉన్నన్ని రోజులు గ్రామాన్ని పోషిస్తాను అని చెప్పి, ఆ విషయాన్ని ఆ గ్రామ సర్పంచ్ లింగయ్యకు తెలియ జేస్తాడు. లింగయ్య ఆ రామయ్య మాటతో అతడిని కౌగిలించుకొని కన్నీటి పర్యంతమయ్యాడు. అలా ఆ గ్రామాన్ని లాక్‌డౌన్ ఉన్నన్ని రోజులు మంచిగా పోషించాడు. అతను చేసిన పనిని గుర్తించిన ప్రభుత్వం అతనికి సన్మానం చేసి సత్కరించింది. అలా సన్మానం అయిపోయి ఇంటికి వెళ్తున్న రామయ్య కాళ్ల మీద పడ్డారు అతని స్నేహితులు. అయితే రామయ్య వాళ్ల స్నేహితుల మాట విని వ్యవసాయాన్ని పక్కన పడితే ఆ ఊరి పరిస్థితి ఏమయ్యేదో ఆలోచించండి.



**గుగులోత్ వెంకటేష్**
బి.కామ్ (సిఏ), ఫస్ట్ ఇయర్

# ప్రేమ వల్ల ఎవరికి లాభం ?

నేటి సమాజం మారటానికి కారణం ప్రేమ. నేటి యువకులకు ప్రేమ అంటే అసలు తెలియదు. ప్రేమ ఒక గొప్ప అనుభూతి. మరో మనిషి చేత ప్రేమించబడడం గొప్ప విషయం. ప్రేమకు చిన్న, పెద్ద అంటూ తేడాలు ఉండవు. ప్రేమ అంటే తల్లిదండ్రులు తమ కొడుకు, కూతురుల మీద చూపించేది ప్రేమ. అన్నదమ్ముల మధ్య, అన్నాచెల్లెలు మధ్య, ఇద్దరు స్నేహితుల మధ్య పుట్టేది ప్రేమే. ప్రేమ కేవలం మనుషుల మధ్యనే కాదు జంతువుల మధ్య, పక్షుల మధ్య కూడా ప్రేమ పుడుతుంది. మనిషి జీవితంలో ప్రేమ ఒకేసారి పుడుతుంది. ప్రేమ కలిగిన వ్యక్తిని మనం ఎన్నడూ మరువలేం.

నేటి సమాజం చెడిపోవడానికి కారణం ప్రేమ. అసలు ప్రేమ అంటే వారికి ఒక్కటే తెలుసు ఒక అమ్మాయి, అబ్బాయిల మధ్య పుట్టేది ప్రేమ అని. అది ప్రేమ కాదు. తమ అందం చేత ఆకర్షితులు అవుతున్నారు. దానినే ప్రేమగా భావించి ప్రాణం కన్న ఎక్కువగా ఇష్ట పడడం తమ మనస్సును తమ శరీరాన్ని మరియు మెదడును మించి ఆలోచనలను తమ ఆధీనంలో లేకుండా అమ్మాయి - అబ్బాయిలు ఒకరిపై ఒకరు ఆలోచనలు పెట్టుకోవడం. అది కూడా తన జన్మలో తనే భార్య, తనే భర్త అని శరీరంపై ఆశతో ఎంతో మంది మొగ్గుతున్నారు. ప్రేమ అంటే ఇది కాదు. నేటి కాలంలో జరిగేది ఇదే, చూసిన మొదటి రోజే ప్రేమ పుడుతుంది. రెండు రోజులు కలిసి తిరుగగానే తమ శరీరంపై ఆశ వెళ్లిపోతుంది. ఏదో ఒక్క కారణంతో విడిపోతారు. కాని కొంత మంది మళ్ళీ విడిపోవడానికి ఇష్టపడరు కానీ ఎదుటి వ్యక్తి నువ్వు నాకు వద్దు అనడంతో ఏమీ ఆలోచించకుండా తమ ప్రాణాలను తీసుకుంటారు.

రెండు రోజులు కలిసి తిరిగిన అమ్మాయి కోసం ప్రాణం తీసుకుంటే, నిన్ను చిన్నప్పటి నుండి పెంచి పెద్ద చేసిన అమ్మ - నాన్నల కోసం నీవు ఏం చేస్తావు. నీపై ఎన్నో ఆశలు పెట్టుకుని కష్ట పడుతున్నారు. వారి పరిస్థితి ఏమిటి? నీవు లేక వారిని ఎవరు ఆదుకుంటారు? ముసలి వారు అయ్యాక వారికి ఆహారం ఎవరు అందిస్తారు? వారికి అండగా ఉండేది ఎవరు? ప్రాణం తీసుకునే ముందు ఒక్క క్షణం కూడా ఆలోచించక పోతే ఆ ప్రాణానికి విలువే లేదు. అటువంటి కొడుకు / కూతురు ఎందుకు. తల్లిదండ్రుల గురించి ఆలోచించని పిల్లవాడు, బ్రతికి వున్న మరణించినట్లే లెక్క. తల్లిదండ్రులు తన ప్రేమను అంగీకరించలేదు. అంటే నువ్వు చూసుకున్న వ్యక్తి నిన్ను సంతోషంగా చూసుకోలేదు అని అర్థం. కాని వారికి కూడా ఇష్టం లేక కాదు. నీ సంతోషం వారికి ఎల్లప్పుడూ కావాలి. కనుక మన తల్లిదండ్రుల మాట విని మారిపోయిన వారు సంతోషంగా ఉంటారు. కాదు కూడదు అని అంటే మాత్రం తమ కష్టాలు వారు భరించడమే.

నేను నేటి సమాజానికి చెప్పేది ఒక్కటే ప్రేమ అమ్మాయి / అబ్బాయి పై చూపించడం కాకుండా తల్లిదండ్రుల పై చూపించండి. వారు చెప్పినట్టు వినండి. మీకు కావలసింది మీ దగ్గరకు వస్తుంది. తల్లిదండ్రుల మీద ప్రేమ చూపించని వారు ఎంత చదువు, డబ్బు ఉన్నవాడైనా నీచుడు కింద లెక్క.

**"ప్రేమను ప్రేమిస్తే, ప్రేమ నిన్ను ప్రేమిస్తుంది.**
**ప్రేమే కద అని తెగిస్తే, ప్రేమ ప్రాణం తీస్తుంది."**

బుక్ రీడర్స్ క్లబ్ పాఠకులు

# చూపుడు వేలు

అఫ్సర్ 22 ఫిబ్రవరి 1964న జన్మించాడు. ఇతడు కవిగా ప్రసిద్ధుడు. అఫ్సర్, ఉమర్ చిన్నప్పటి నుండి మంచి స్నేహితులు. ఉమర్ పేద కుటుంబంలో జన్మించాడు. అయినా వారి మధ్య ఎప్పుడు ధనిక, పేద అనే భేదం లేకుండా కలిసి మెలిసి ఉండేవారు.

ఉమర్ గురించి అఫ్సర్ భార్య పిల్లలు అడుగుతున్నారు. అయితే ఉమర్ తను పేదవాడు అయినప్పటికి ఒక అద్దె ఇంట్లో నివాసం ఉంటూ ప్రయివేట్ పాఠశాలలో ఉర్దూ, పర్షియన్ భాషలలో బోధిస్తూ జీవనాన్ని గడుపుతున్నాడు. రోజు సాయంత్రం, తన వాడలోని పేద పిల్లలకు బోధిస్తున్నాడు. తమ మతంలోని పేద పిల్లలను చదివించాలని ఉమర్ అభిలాష.

ఒక రోజు తనకు అవకాశం వచ్చింది. కరోనా ప్రపంచాన్ని వణికిస్తున్న సమయంలో ఢిల్లీలోని మర్కజ్‌కు వెళ్తే తను అనుకున్నది నెరవేరుస్తానని ముస్లిం మతంలోని మత బోధకులు ఆహ్వానించారు. దీన్ని ఉమర్ ఒప్పుకున్నాడు. పేద పిల్లల కోసం మర్కజ్‌కు వెళ్ళాడు. కాని దురదృష్టవశాత్తు తనకు కరోనా సోకింది. అప్పటి వరకు తనంటే ఇష్టం ఉన్నవారు ద్వేషించడం మొదలు పెట్టారు. పోలీసు వారు మాటలతోనే ఉమర్ గుండె బద్దలు చేశారు. తను గత ఇరవై సంవత్సరాలుగా అద్దెకు ఉంటున్న ఇంటి యజమాని ఇల్లు ఖాళీ చేయాలని చెప్పి సామాన్లు బయటకు పడేశాడు. ఉమర్ కుటుంబ సభ్యులను దోషిలా అందరూ చూపుడు వేలు చూపిస్తున్నారు.

వాడలోని ప్రజలందరూ భయంతో, కోపంతో నానా మాటలతో ఉమర్ తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారు. తను వెళ్ళడం తప్పు కావచ్చు. కాని పేద పిల్లల చదువు కొరకు వెళ్ళాడు. ఈ విషయనాన్ని ఎవరూ అర్థం చేసుకోకపోవడం చింతించాల్సిన విషయం. తన ఆలోచనలను, వ్యక్తిత్వాన్ని అందరూ కించపరిచారు.

# ఇచ్చాటనే...

రిషి శ్రీనివాస్ 8 ఆగస్టు 1989న విజయనగరంలో జన్మించారు.

ఇది ఒక నిరుద్యోగి కథ. అతని పేరు హరిశ్చంద్ర. డిప్లమా పూర్తి చేశాడు. హైదరాబాద్‌లో కార్ డ్రైవర్‌గా సెక్యూరిటీ గార్డుగా తదితర ఉద్యోగాలు చేశాడు. తనకు తన మరదలు చందు అంటే ఇష్టం. చందుని వివాహం చేసుకోవాలంటే తను ఉద్యోగం సాధించాలని షరతు పెట్టాడు. మినరల్ వాటర్ వ్యాపారం చేశాడు. కొన్ని వస్తువులు అమ్మకాలు చేశాడు. తరువాత ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో వెంచర్‌గా పనిలో చేరాడు. కాని అందులో ప్లాట్లు అమ్మితే గాని జీతం ఇవ్వరు. రోడ్డుపైన ప్లాట్లు అమ్మడానికి వచ్చే కార్లను ఆపి మరి వాళ్ళకు ప్లాట్లు కొనేటట్లు చేయాలి. అందరూ తీసుకుంటా అంటారు గానీ, తరువాత ఫోన్ చేసిన సమాధానం ఇవ్వరు.

తన మరదలు వాట్సప్‌లో అమ్మాయి డి.పి. పెట్టి మెసెజ్ చేయమని సలహా ఇచ్చింది. తను అలాగే చేశాడు. తనకు ఇచ్చిన టార్గెట్ కన్నా ఎక్కువ ప్లాట్లు అమ్మాడు. డి.పి.లో ఉన్న తన మరదలు ఫోటో చూసి అందరూ ప్లాట్లు కొన్నారు. కానీ తను ఎంతో వివరించిన ఒక్కరూ కూడా ప్లాట్లు తీసుకోలేదు. ఇలా ఒక నిరుద్యోగి సమాజంలో ఇబ్బంది పడుతుంటాడు.



**పి. అనూరాధ**
అసిస్టెంట్ ప్రొఫెసర్
గణిత శాస్త్ర విభాగం

# వేద గణితం

భారతదేశం ప్రపంచానికి అందించిన అద్భుత బహుమతి వేదగణితం. వేదము అనగా జ్ఞానము. వేదగణితం నాలుగు వేదాలలో ఒకటైన అధర్వణ వేదం నందు పొందుపరచబడి ఉంది. ఈ అధ్వరణ వేదం నుండి శ్రీశ్రీశ్రీ స్వామీ భారతీ క్రిష్ణ తీర్థ గారిచే తిరిగి కనుగొనబడి 16 సులభ సూత్రాలు మరియు ఉప సూత్రాల రూపంలో అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ వేదగణిత సాధన ద్వారా మనకు అమోఘమైన ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఘ్రాణశక్తి వస్తాయి.

చాలా సులభంగా, తక్కువ సమయంలో, వేగంగా, ఖచ్చితత్వంతో మనం ఈ వేదగణితం ద్వారా గణిత సమస్యలను సాధించవచ్చు. పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు మరియు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఇది ఎంతో ఉప యుక్తకరం. ఈ వేదగణితం యొక్క గొప్పతనం తెలియజేయడానికి మీకు ఒక సులభ పద్ధతిని పరిచయం చేస్తున్నాను.

1. Finding Square of a number.

ఇచ్చిన సంఖ్య 10, 100, 1000, 10,000.... etc... వంటి సంఖ్యలకు దగ్గరగా ఉంటే

ఉదా. $(96)^2$ = ? కనుగొనుము.

96 అనునది 100 కంటే 4 తక్కువ. కనుక

$(96)^2 = (96-04) / (04)^2$

= (96 నుండి 04ను తీసివేయాలి) / (04 వర్గం రాయాలి)

= 92/16

$(96)^2 = 9216$ (ఇది జవాబు).

**2వ ప్రశ్న.**

$(109)^2 = ?$

109 అనునది 100 కంటే 9 ఎక్కువ కనుక

$(109)^2 = (109+9) / (09)^2$

(109కు 09 కలపాలి) ప్రక్కన $(09)^2$ రాయాలి

= 11881

**3వ ప్రశ్న.**

$(989)^2 = ?$

$(989)^2 = (989-11) / (011)^2$

= 978121

**4వ ప్రశ్న.**

$(1014)^2 = ?$

$(1014)^2 = (1014+14) / (014)^2$

$= 1028196$

**5వ ప్రశ్న.**

$(9998)^2 = ?$

$(9998)^2 = (9998-0002) / (0002)^2$

$= 99960004$

**6వ ప్రశ్న.**

$(100005)^2 = ?$

$(100005)^2 = (100005+00005) / (00005)^2$

$= 10001000025$

**7వ ప్రశ్న**

$(999999991)^2 = ?$

$(999999991)^2 = (999999991-9) / (000000009)^2$

$= 999999982000000081$

See really how amazing this is so everyone learn and enjoy the bueaty of Vedic Maths.






**డా॥ బి. ధనమూర్తి**
M.A., M.Ed., M.Phil., Ph.D.,
లెక్చరర్, పొలిటికల్ సైన్స్


# నేరస్థ జాతులు – చట్టాలు – వాటి పూర్వపరాలు

భారతదేశంలోని కొన్ని గిరిజన తెగలను నేరస్థ జాతులుగా బ్రిటీష్ ప్రభుత్వం గుర్తించి, వాటిని నివారించేందుకు చేసిన దుర్మార్గపు, క్రూరహింసలతో కూడిన నిర్భంద చట్టమే ఈ క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్... దీనిని "చీటాకు చట్టము" అని అంటారు. 1871 నాటికి మధ్య భారతంలో గిరిజన తిరుగుబాట్లు జరిగాయి. ఈ తిరుగుబాట్లు బ్రిటీష్ ప్రభుత్వానికి కునుకు లేకుండా చేశాయి. (ఉదా. సంతాల్ తిరుగుబాటు, హైలా, బిర్సాముండా) గిరిజనులకు పోరాట దృక్పథం నుండి మళ్ళించేందుకు వ్యూహాత్మకంగాను, ఆచరణాత్మకంగాను వ్యవహరించి గిరిజనుల యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి ఆత్మన్యూనతా భావంతో ఉండుట ద్వారా తిరుగుబాట్లను నివారించవచ్చునని గుర్తించి క్రిమినల్ ట్రైబ్‌యాక్ట్ అనే పాచికను రూపొందించి సఫలీకృతుడైనాడు ఈ యాక్ట్ సృష్టికర్త జె.ఎం.స్టీఫెన్. నాటి బ్రిటీష్ ఇండియా ప్రభుత్వపు కార్యదర్శులలో శక్తిమంతుడుగా పేరొందిన జె.ఎం.స్టీఫెన్ బ్రిటీష్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ తక్షణ ఆవశ్యకతను బ్రిటీష్ ప్రభుత్వానికి, ఉద్యోగులకు క్రింద పేర్కొనబడిన విధంగా వివరించి, ఒప్పించి చట్టం రావటానికి సఫలీకృతుడైనాడు.

హిందూ దేశం యొక్క ప్రత్యేక లక్షణము దాని కులతత్వము. వర్తకులందరిదీ ఒక కులం. వడ్రంగం పని చేసే వారిది ఒక కులం. యుగాలు మారినా ఏ కులవృత్తిలో పుట్టినవాడు ఆ కులవృత్తిలోనే ఉండవలెను. నేరాలు చేసే వృత్తివారు ఒక కులానికి చెందినవారై ఉండాలి. వారి సంతతి కూడా విధిగా నేరాలు చేయక తప్పదు. వీరిని రూపు మాపితే తప్ప నేరాలు చేయక మానరు. ఇదివరలో నేరస్తుడు, ఇప్పుడు నేరస్తుడు, ఇక ముందూ నేరస్తుడే. నేరమే అతని కులము, అతని వ్యాపారము. అతనిలో మార్పే ఉండదు. నేరం చేయడం అనే మతం అన్నా తప్పుకాదు.

**నేరస్థ జాతుల చట్టము – అందలి ముఖ్యాంశాలు :**

నేరస్థ జాతులు లేదా క్రిమినల్ ట్రైబ్స్ చట్టము మన దేశంలో మొట్టమొదట 1871వ సంవత్సరములో చర్చించి, ఆమోదించిన పిమ్మట 1872వ సంవత్సరంలో నాటి బ్రిటీష్ ఇండియా ప్రభుత్వ కార్యదర్శి జె.ఎం.స్టీఫెన్ ప్రవేశ పెట్టారు. ఈ చట్టాన్ని దేశ వ్యాప్తంగా దాదాపు 200 జాతులపై ప్రయోగించారు. ఆంధ్ర ప్రాంతంలో 1924వ సంవత్సరం నుండి సి.టి. యాక్టు అమలు పర్చారు. ఈ చట్టము పరిధిలో యానాది, ఎరుకుల, లంబాడీలు ఎక్కువగా మన రాష్ట్రంలో నిర్భంధాల్ని, క్రూరహింసలను ఎదుర్కొన్నవారు ఎరుకుల తెగవారు, రాజస్థాన్‌లో అయితే "మీనా" తెగవారు.

**ముఖ్యాంశాలు:**

**రహదారి చీటి :** ఒక గిరిజనుడు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ఏదైనా పని మీద వెళ్లవలసి వచ్చినపుడు ఆ వ్యక్తి గిరిజనుడని, ఫలాన తెగకు చెందినవాడని స్థానిక "మున్సబ్" చేతి సంతకంతో ఒక చీటి తీసుకుని పోవాలి. ఆ చీటిని రహదారి చీటి అంటారు. ఆ చీటి లేని గిరిజనుడిని నేరస్తుడుగా పరిగణించి జైలు శిక్ష విధించవచ్చు. ఈ చట్టానికి "చీటాకు చట్టము" అని పేరు.

**గ్రామ మునసబు మరియు పోలీసుల ఎదుట హాజరగుట :** గ్రామాల్లో నివసిస్తున్న ఎరుకుల, యానాదులను ప్రతిరోజు రాత్రి 11 గంటలకు, వేకువ జామున 3 గంటలకు దగ్గరలోని పట్టణము నందు పోలీసుల ఎదుట, గ్రామ

మునసబు ఎదుట హాజరు కావలెను. హాజరు కానిచో ఆ రోజు వారి చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఏదైనా దోపిడీలు, నేరాలు జరిగినా వారినే నేరస్తులుగా భావించటం జరుగుతుంది. కేసులు బనాయించడం జరుగుతుంది.

**పోలీసుల రిపోర్టు :** నేరగ్రస్థ జాబితాలో చేర్చుటకు ఎలాంటి నేరాలు చేసియుండనక్కర్లేదు. ఏ శిక్షలు అనుభవించి యుండనవసరం లేదు. కేవలం నేరస్తునిగా అనుమానించి పోలీసులు రిపోర్టు ఆధారంగానే యావజ్జీవం, దీపాంతరం మరియు చట్టం యొక్క నిర్బంధాలను, హింసలను అనుభవించి తీరవలసిందే.

**దీపాంతర / యావజ్జీవ కారాగార శిక్ష :** ఆసామి కొట్టము నుండి సందెను గడ్డి దొంగతనముగా తీసుకుని పోయిననూ, అటువంటి చిన్నా, చితకా నేరాలు కనీసం మూడవసారి సి.టి.యాక్ట్ రిజిస్టరులో నమోదు కాబడిన వారికి విధించబడే శిక్షను దీపాంతర / యావజ్జీవ కారాగార శిక్షలు అంటారు.

**స్వదేశీ సంస్థానాలు – సిటి యాక్టు నిర్వహణ :** ఒక వైపు బ్రిటీష్ ప్రభుత్వం సిటి యాక్టు అనే కర్రను గిరిజనుల వీపుపై కరాళనృత్యం చేయిస్తుంటే స్వదేశీ సంస్థానాధీశులు సిటి యాక్టును తమకు అనుకూలంగా సవరించుకుని ఉత్తర్వులిచ్చి అమానుషంగా చిత్రవధకు గురిచేశారు. అలాంటి వాటిలో రాజస్థాన్‌లోని ఝులానాడ్ సంస్థానం ఒకటి. 1948వ సంవత్సరంలోని "ఝులానాడ్" రాచరిక పాలనలో కంజర్, శాన్సీ, బిల్, దావూరి, కాల్ అనే తెగలను నేరస్థ జాతులుగా గుర్తించారు. వీరు ఆ సంస్థానపు పొలిమేర్లలో కనిపించినట్లయితే వారిని జైలులో పెట్టి వారి ఆస్తులను స్వాధీన పర్చుకుని, కొన్ని ఏండ్లపాటు జైల్లో పెట్టి నిర్బంధించేవారు. రాజు గారి పోలీసులను చూసి వారు అడవిలోకి పారిపోయినపుడు వారిని పోలీసులు వెంటాడేవారు. పోలీసులకు దొరకకుండా పారిపోయే ప్రయత్నం చేసినందుకు కనీసం 15 సంవత్సరాల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. వీరు ఏ నేరం చేయాల్సిన అవసరం లేదు. అనుమానంపై గ్రామ మునసబు, పోలీసులు ఫిర్యాదులుఉంటే చాలు.

**సెటిల్‌మెంట్ ఏర్పాటు – క్రూరహింసలు :** నేరస్థ జాతులుగా పేర్కొంటున్న గిరిజన తెగల కుటుంబాలను ఒక చోట చేర్చి వారిలో పరివర్తన తీసుకురావడానికి చేసే ఏర్పాటును "సెటిల్‌మెంట్లు" అంటారు. ఈ సెటిల్‌మెంట్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 130 దాకా ఏర్పాటు చేశారు.

ఈ నేపథ్యంలో బ్రిటీష్ ప్రభుత్వము విదేశీ క్రైస్తవ మిషనరీలను ప్రవేశింపచేశాయి. నేరస్తులను ఏసుక్రీస్తు బోధనల ద్వారా హృదయ పరివర్తన తెచ్చి నీతి, నిజాయితీ గలవారుగాను, సత్యసందులుగాను తెస్తామని ప్రకటించాయి. వెనువెంటనే నేరస్థ కుటుంబాలను ఒక చోట చేర్చి ఈ సెటిల్‌మెంట్ బాధ్యత 'సాల్వేషన్ ఆర్మీ' అనే క్రైస్తవ రక్షణ దళానికి అప్పజెప్పబడినది. క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారికి మానసికంగా, భౌతికంగా రక్షణ కలుగుతుందనే భావాన్ని మత బోధకులు నయాన, భయాన ప్రబోధించినారు. ఈ విధంగా గిరిజనులపై క్రైస్తవ మత బోధకుల పెత్తనం ప్రారంభమైనది. మహబూబ్‌నగర్ జిల్లాలోని లింగాల, నెల్లూరు జిల్లాలోని కప్పరాళ్ళతిప్ప, గుంటూరు జిల్లాలోని స్టూవర్టుపురం, సీతానగరం, చిత్తూరు జిల్లాలోని భూములగడ్డ సెటిల్‌మెంట్లుగా ఏర్పడినవే.

**ఆంధ్రప్రదేశ్‌లోని 'సెటిల్‌మెంటు – ప్రాంతాలు :** 1. గుంటూరు జిల్లా, స్టూవర్టుపురం 1914లో ఏర్పాటు చేశారు. 2. కడప జిల్లాలో, పులివెందుల, 3. కర్నూలు జిల్లాలో సిద్ధాపురం, 4. చిత్తూరు జిల్లాలో పదిరికుప్పం.

భారతదేశంలో ఎరుకులను వివిధ పేర్లతో పిలుస్తున్నారు. మహారాష్ట్రలో 'కైనాడి' అని, తమిళనాడులో 'కొరవర్' అని, మధ్యప్రదేశ్‌లో 'కుర్రు' అని, పాండిచ్చేరిలో 'నిద్ధనారులు' అని పిలుస్తున్నారు.

1871 నుండి 1952 వరకు 80 సంవత్సరాలపాటు ఆంధ్రప్రదేశ్‌లో ఎరుకుల ప్రజలు తీవ్ర నిర్బంధానికి గురి అయ్యారు. ఆ తర్వాత 1952 నుండి 1956 వరకు ఆంధ్ర ప్రాంతంలో ఎరుకులను గిరిజనులుగాను, తెలంగాణాలో 1976 వరకు గిరిజనేతరులుగాను విభజించి పాలించారు. నాడు తెల్లదొరలు, నేడు నల్లదొరలు ఒకే తానులో గుడ్డలేనని నమ్మనంత కాలం మోసపోతూనే ఉంటారు.

**సిటి యాక్టు పై ప్రముఖుల అభిప్రాయాలు :**

**జవహర్‌లాల్ నెహ్రూ :** 1936 అక్టోబర్ 18వ తేదీన నెల్లూరులో జరిగిన బహిరంగ సభలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రసంగిస్తూ.. 'సిటి యాక్టు' యొక్క క్రూరమైన నిర్భంధాలు, దుర్మార్గమైన పని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**ముత్తా వెంకట సుబ్బయ్య :** మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి అయిన ముత్తా వెంకట సుబ్బయ్య ఈ దేశంలోని అమానుష క్రూరమైన చట్టాలు మరెక్కడా లేవని తెలిపారు.

**టంగుటూరి ప్రకాశం :** ప్రజల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసి మనోవేదనకు గురిచేసే చట్టాలు రద్దు కావాలని తెలిపారు.

**ముగింపు :** భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948వ సంవత్సరంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా టంగుటూరి ప్రకాశం గారు సిటి యాక్టు రద్దు చేశారు. కాని దేశమంతటా రద్దు కాలేదు. అయితే శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారి నేతృత్వంలో వారి కోరిక మేరకు ఒక కమిటీని భారత ప్రభుత్వం 1949లో వేసింది. ఆ కమిటీ 1950లో తుది నివేదికను ప్రధాని నెహ్రూ గారికి సమర్పించిన పిమ్మట 1952లో దేశవ్యాప్తంగా "క్రిమినల్ ట్రైబ్స్ యాక్టు"ను రద్దు చేశారు. అయితే సిటి యాక్టు రద్దైనా, ఆ తర్వాత అదే క్రూర స్వభావంతో కూడిన అలవాటుగా నేరాలు చేయు చట్టం ప్రవేశ పెట్టారు. నేటికి దీని వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

Habitual Afenders Acts ని రద్దు చేయవలసిన అవసరం ఉంది.




TASK training on "JAVA ORACLE"
Date: 12-02-2022 to 16-02-2022.
TSKC

**బోయినపల్లి దాక్షాయిని**
సెకండ్, ఎం.ఎస్.డి.ఎస్.,

# దేశం గర్వించదగ్గ గణిత మేధావి : శ్రీనివాస రామానుజన్

**పరిచయం :**



పూర్వకాలం నుండే భారతదేశానికి గణితశాస్త్రంలో ప్రముఖ స్థానం ఉంది. ఆర్యభట్టు, వరాహమిహిరుడు, భాస్కరాచార్యులు బ్రహ్మకాలంలో మొదలైనవారు గణిత శాస్త్రాన్ని సుసంపన్నం చేశారు. ఆధునిక కాలంలో శ్రీనివాస రామానుజన్ ఆ వరుసలో నిలిచారు. చిన్నప్పటి నుండే గణితమే ఊపిరిగా జీవించాడు. తన జీవితమంతా అంకెలు, వాటితో చేయదగిన లెక్కలతోనే కాలం గడిపాడు. డిగ్రీలు సంపాదించలేకపోయినా డిగ్రీలను మించిన జ్ఞానాన్ని సంపాదించాడు. స్వయం ప్రతిభతో తన వంతు సమీకరణలు, సూత్రాలు సృష్టించాడు.

**రామానుజన్ బాల్యం :**

శ్రీనివాస అయ్యంగార్, కోమల తమ్మాళ్ దంపతులకు చాలాకాలం వరకూ సంతానం కలగలేదు. కొన్నాళ్ళకు రామానుజన్ ఈరోడ్‌లోని మాతామహుల ఇంట 1887వ సంవత్సరం డిసెంబర్ 22వ తేదీన జన్మించాడు. రామానుజన్‌కు మూడు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు సరిగ్గా మాట్లాడలేక పోయేవారు. పైగా అప్పుడే మశూచికం కూడా వచ్చింది. అది 1892వ సంవత్సరం అక్టోబర్ 1వ తేది. రామానుజన్‌కి అయిదు సంవత్సరాల వయస్సు వచ్చింది. పక్కింటి వసారాలో ఒక వీధి బడి నడుస్తూ ఉండేది. రామానుజన్‌ను ఆ బడిలో చేర్పించారు. అక్కడ మాతృభాష తమిళంతో పాటు సంస్కృతం కూడా నేర్పేవారు. 1894 మార్చి నెలలో అమ్మమ్మ గారి ఊరికి వెళ్ళవలసి వచ్చింది. వారప్పుడు కాంచీపురంలో ఉండేవారు. అక్కడొక “తెలుగు బడి” ఉంటే రామానుజన్ దానిలో చేరాడు.

అతడు చదివే పాఠశాలలో 1500 మంది విద్యార్థులు ఉండేవారు. అంతమందికి 30 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. లెక్కల ఉపాధ్యాయుడికి “స్కూల్ టైం టేబుల్” తయారు చేసే పని ఉంది. అది చాలా కష్టమైన పని. ఆ ఉపాధ్యాయుడు రామానుజన్‌కు ఆ పనిని అప్పజెప్పాడు. దానిని సమర్థంగా తయారు చేసి లెక్కల ఉపాధ్యాయుడి మన్ననలను అందుకున్నాడు.

అవి ఎనిమిదో తరగతి చదివే రోజులు. వయస్సు 12 సంవత్సరాలు. త్రికోణమితికి చెందిన “అయిలర్” సూత్రాలను స్వయంగా సాధించటం నేర్చుకున్నాడు.

**విద్యాభ్యాసం :**

1903లో మద్రాసు యూనివర్శిటీకి చెందిన ‘మెట్రిక్యులేషన్’ పరీక్ష రాశాడు. అదే సంవత్సరం డిసెంబరులో ఫలితాలు వచ్చాయి. ఆంగ్లం, గణితాలలో ఎక్కువ మార్కులు సంపాదించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించ లేకపోయినా పై చదువులు చదివించాలని తల్లిదండ్రులు నిర్ణయించుకున్నారు. దానికి తోడు ప్రతిభావంతులకు ఇచ్చే “సుబ్రహ్మణ్యం స్కాలర్‌షిప్” లభించింది. కుంభకోణంలో ఉన్న జూనియర్ కళాశాలలో ఎఫ్.ఎ.లో చేరాడు. ఎఫ్.ఏలో గణితంతో పాటు భౌతిక శాస్త్రం, శరీర శాస్త్రం, గ్రీక్ లేదా రోమ్ దేశాల చరిత్ర, ఇంగ్లీష్ లేదా సంస్కృతం బోధిస్తూ ఉండేవారు. ఎప్పుడు లెక్కల్లో మునిగితేలే అతడు ఇతర పాఠ్యాంశాలను అశ్రద్ధ చేశాడు. అందువల్ల అత్యధిక

మార్కులు వచ్చిన జూనియర్ ఎఫ్.ఏ పరీక్షలో తప్పాడు. అది 1904లో జరిగింది. కొందరు స్నేహితులు అతడిని కష్టకాలంలో ఆదుకోవటానికి ముందుకు వచ్చారు. మళ్ళీ ఎఫ్.ఏ.లో చేరమని ప్రోత్సహించారు. దానితో మద్రాసులో ఉన్న అమ్మమ్మ దగ్గరకు చేరుకున్నాడు. అక్కడ ఉన్న "పచ్చియప్పన్ కళాశాల"లో మళ్ళీ జూనియర్ ఎఫ్.ఏలో చేరాడు. మళ్ళీ అపజయమే ఎదురైంది.

**లండన్ ప్రయాణం :**

మద్రాసు యూనివర్సిటీ నుండి పరిశోధక వేతనం పొందుతున్న రామానుజన్, వారికి మూడు నెలలు రిపోర్టును అందించాడు. దానిలోని ఫలితాలను అక్కడి వారెవరూ అర్థం చేసుకోలేకపోయారని అంటారు. రామానుజన్‌ను ఎట్లాగయినా కేంబ్రిడ్జికి రప్పించాలని హార్డీ నిశ్చయించుకున్నాడు. దానికి తగిన ప్రయత్నాలు ప్రారంభించాడు. ట్రినిటీ కాలేజీలో ఇ.హెచ్.నెవెల్లి అనే ఆచార్యుడు ఉన్నాడు. ఆయన మద్రాసు యూనివర్సిటీలో అతిథి ఉపన్యాసాలను ఇవ్వడానికి వచ్చాడు. రామానుజన్‌ను కేంబ్రిడ్జికి తీసుకురావలసిన బాధ్యతను హార్డీ ఆయనకు అప్పగించాడు.

రామానుజన్ నెవెల్లీని కలుసుకున్నాడు. కేంబ్రిడ్జికి రావటం వలన కలిగే లాభాలను ఆయన వివరించి చెప్పాడు. సర్ ఫ్రాన్సెస్‌స్ప్రింగ్‌తో కూడా చెప్పించాడు. తరువాత జనవరిలో యూనివర్సిటి రిజిస్ట్రరు డ్యూస్ బరీకి కూడా ఉత్తరం రాశాడు. ఇలా వీరందరూ రామానుజన్ ఉన్నత విద్యాభ్యాసం కోసం సహాయం చేశారు. వారి కృషి ఫలితంగా ఫిబ్రవరి 12వ తేదీన ఉపకార వేతనాన్ని మంజూరు చేస్తున్నట్లు యూనివర్సిటీ ఉత్తర్వు జారీ చేసింది. మార్చి 17వ తేదీన "ఎస్.ఎస్.నెవాస" అనే ఓడ ఇంగ్లాండుకు బయలుదేరబోతున్నది. దానిలో రామానుజన్ ప్రయాణం చేయటానికి "బిన్నీ కంపెనీ" రెండవ తరగతి టికెట్టును కొని ఉచితంగా ఇచ్చింది. 1914 మార్చి 17న ఓడ ఇంగ్లాండుకు బయలు దేరింది. తరువాతి నెల 14న రామానుజన్ లండన్ చేరుకున్నాడు.

**విదేశీయానం :**

పోర్టు ట్రస్టులో ఉద్యోగ విధుల్ని నిర్వహిస్తూనే తీరిక సమయాలలో లెక్కలు చేస్తూ ఉండేవాడు. దాని కోసం కాగితాలు కొనలేక నానా ఇబ్బందీపడేవాడు. ఆఫీసులో పనికిరాని పారవేసిన కాగితాలను సేకరించేవాడు. వాటిపైన లెక్కలన్ని చేసేవాడు. అంతేకాక 1911లో ఇండియన్ మేథమాటికల్ సొసైటీ జర్నల్‌లో మొదటి పరిశోధనాపత్రం ప్రచురించాడు. ఆ తరువాత అదే పత్రికలలో రెండు వ్యాసాలతో పాటు, సాధించవలసిన కొన్ని సమస్యలు ప్రచురించాడు. ఈ వ్యాసాలు చాలా మంది మేధావుల దృష్టిలో పడ్డాయి.

ట్రినిటి కాలేజిలో ఇ.హెచ్.నెవెల్లి అనే ఆచార్యుడు ఉన్నాడు. ఆయన మద్రాసు యూనివర్సిటీలో అతిథి ఉపన్యాసాలను ఇవ్వడానికి వచ్చాడు. రామానుజన్‌ను కేంబ్రిడ్జికి తీసుకురావాల్సిన బాధ్యతను హార్డీ ఆయనకు అప్పగించాడు. ఎస్.ఎస్.నెవాస అనే ఓడ ఇంగ్లాండుకు బయలు దేరబోతున్నది. దానిలో రామానుజన్ ప్రయాణం చేయటానికి బిన్నీ కంపెనీ రెండవ తరగతి టికెట్టును కొని ఇచ్చింది. 1914 మార్చి 17న ఓడ ఇంగ్లాండుకు బయలు దేరింది. తరువాతి నెల 14న రామానుజన్ లండన్ చేరుకున్నాడు.

**రామానుజన్ ఆవిష్కరణలు :**

ఒకరోజు మాటల సందర్భంలో హార్డీ ఇలాగ అన్నాడు. "నేను ఎక్కి వచ్చిన కారు నెంబరు 1729. దీనిలో విశేషం ఏమి కనిపించటం లేదయ్యా?" ఆ మాటలు శ్రద్ధగా విన్నాడు రామానుజన్. ఏమి తడబడకుండా "అయ్యా! మీ ఊహ సరికాదు. ఇది చాలా కుతుహలమైన సంఖ్య. మూడు ఘాతం గల రెండు సంఖ్యల మొత్తంగా, రెండు విధాలుగా రాయవచ్చు. మూడు ఘాతంగా ఇలా రాయడానికి వీలయ్యే కనిష్ఠ సంఖ్య కూడా ఇదే!.

$1^3+12^3=9^3+10^3=1729$

అంటే $1^3=1\times1\times1=1$, $12^3=12\times12\times12=1728$

$1+1728=1729$

అట్లాగే $9^3=9\times9\times9=729$,

$10^3=10\times10\times10=1000$

$729+1000=1729$

ఈ వివరణ విని ఆశ్చర్య పోవటం హార్డే వంతు అయింది. 1729 రామానుజన్ సంఖ్య అంటారు. అయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించారు. పదమూడేళ్ళకే ఎస్.ఎల్.లోని త్రికోణమితిపై రాసిన పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాదు తను సొంతంగా సిద్ధాంతాలను కూడా ప్రారంభించాడు.

ఇంగ్లాండ్‌లో "రాయల్ సొసైటీ ఆఫ్ ఇంగ్లాండ్" అని ఉన్నది. ఏ రంగంలోనైనా విశేషంగా కృషి చేసిన వారికి ప్రతిష్ఠాత్మకమైనా బిరుదును ఇస్తుంది. అదే ఎఫ్.ఆర్.ఎస్. ఆ బిరుదుకు రామానుజన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

**ముగింపు :**

రామానుజన్ వినయశీలి... ఉదార స్వభావం కలవాడు. అహంకారం లేనివాడు.. అందరికీ విధేయుడు. ఎవరేమన్నా పట్టించుకొనేవారు కాదు.. "అంకెలు వీడితో కబుర్లు చెబుతాయి" అని అనేవారు. ఇలా ఎన్నో సూత్రాలను ఆవిష్కరించిన రామానుజన్ అతి చిన్న వయస్సులోనే మరణించాడు. జీవితకాలం తక్కువ అయిన భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు చాలా ఎత్తుకు తన ఆవిష్కరణలతో తీసుకెళ్ళాడు.

**ఆధార గ్రంథం :**

సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త – శ్రీనివాస రామానుజన్

సంక్షిప్త జీవిత చరిత్ర

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్




Job Mela : Department of Commerce



**పోలుబోయిన నాగవర్ధన్**
బి.కామ్ (సిఏ), ఫస్ట్ ఇయర్

# ప్రేమ వల్ల ఎవరికి లాభం..?

నేటి సమాజం ఇలా మారడానికి కారణం ప్రేమ. నేటి యువకులకు ప్రేమ అంటే అసలు తెలియదు. ప్రేమ ఒక గొప్ప అనుభూతి. మరొక మనిషి చేత ప్రేమించబడడం గొప్ప విషయం. ప్రేమకు చిన్న, పెద్ద అంటూ తేడాలు ఉండవు. ప్రేమ అంటే తల్లిదండ్రులు తమ కొడుకు, కూతురుల మీద చూపించేది ప్రేమ, అన్నదమ్ముల మధ్య, అన్నచెల్లెల మధ్య, ఇద్దరు స్నేహితుల మధ్య పుట్టేది ప్రేమే. ప్రేమ కేవలం మనుషుల మధ్యనే కాదు జంతువుల మధ్య, పక్షుల మధ్య కూడా ప్రేమ పుడుతుంది. మనిషి జీవితంలో ప్రేమ ఒకేసారి పుడుతుంది. ప్రేమ కలిగిన వ్యక్తిని మనం ఎన్నడూ మరువలేం!

నేటి సమాజం చెడిపోవడానికి కారణం ప్రేమ. అసలు ప్రేమ అంటే వారికి ఒక్కటే తెలుసు ఒక అమ్మాయి, అబ్బాయిల మధ్య పుట్టేది ప్రేమ అని, అది ప్రేమ కాదు. తమ అందం చేత ఆకర్షితులు అవుతున్నారు. దానినే ప్రేమగా భావించి ప్రాణం కన్నా ఎక్కువగా ఇష్టపడడం, తమ మనస్సును, తమ శరీరాన్ని మరియు మేధస్సును మించి ఆలోచనలు చేయడం. తమ ఆధీనంలో లేకుండా అమ్మాయి-అబ్బాయిలు ఒకరిపై ఒకరు ఆలోచనలు పెట్టుకోవడం అది కూడా తన జన్మలో తనే భార్య, తనే భర్త అని శరీరంపై ఆశతో ఎంతో మంది మోసపోతున్నారు. ప్రేమ అంటే ఇది కాదు. నేటి కాలంలో జరిగేది ఇదే చూసిన మొదటి రోజే ప్రేమ పుడుతుంది. రెండు రోజులు కలిసి తిరగగానే తమ శరీరంపై ఆశ వెళ్లిపోతుంది. ఏదో ఒక కారణంతో విడిపోతారు. కాని కొంత మంది మళ్లీ విడిపోవడానికి ఇష్టపడరు. ఎదుటి వ్యక్తి నువ్వు నాకు వద్దు అనడంతో ఏమీ ఆలోచించకుండా ప్రాణాలను తీసుకుంటారు.

రెండు రోజులు కలిసి తిరిగిన అమ్మాయి కోసం ప్రాణం తీసుకుంటే, నిన్ను చిన్నప్పటి నుండి పెంచి పెద్ద చేసిన అమ్మ - నాన్నల కోసం నీవు ఏం చేస్తావు. నీపై ఎన్నో ఆశలు పెట్టుకుని కష్ట పడుతున్నారు. వారి పరిస్థితి ఏమిటి? నీవు లేక వారిని ఎవరు ఆదుకుంటారు? ముసలి వారు అయ్యాక వారికి ఆహారం ఎవరు అందిస్తారు? వారికి అండగా ఉండేది ఎవరు? ప్రాణం తీసుకునే ముందు ఒక్క క్షణం కూడా ఆలోచించక పోతే ఆ ప్రాణానికి విలువే లేదు. అటువంటి కొడుకు / కూతురు ఎందుకు. తల్లిదండ్రుల గురించి ఆలోచించని పిల్లవాడు, బ్రతికి వున్నా మరణించినట్లే లెక్క. తల్లిదండ్రులు తన ప్రేమను అంగీకరించలేదు. అంటే నువ్వు చూసుకున్న వ్యక్తి నిన్ను సంతోషంగా చూసుకోలేడు అని అర్థం. కాని వారికి కూడా ఇష్టం లేక కాదు. నీ సంతోషం వారికి ఎల్లప్పుడూ కావాలి. కనుక మన తల్లిదండ్రుల మాట విని మారిపోయిన వారు సంతోషంగా ఉంటారు. కాదు కూడదు అని అంటే మాత్రం కష్టాలు భరించడమే.

నేను నేటి సమాజానికి చెప్పేది ఒక్కటే ప్రేమ అమ్మాయి / అబ్బాయి పై చూపించడం కాకుండా తల్లిదండ్రుల పై చూపించండి. వారు చెప్పినట్టు వినండి. మీకు కావలసింది మీ దగ్గరకు వస్తుంది. తల్లిదండ్రుల మీద ప్రేమ చూపించని వారు ఎంత చదువు, డబ్బు ఉన్నవాడైనా నీచుడు కింద లెక్క.

**"ప్రేమను ప్రేమిస్తే, ప్రేమ నిన్ను ప్రేమిస్తుంది.**
**ప్రేమే కద అని తెగిస్తే, ప్రేమ ప్రాణం తీస్తుంది."**

**వై. మహేష్**
అసిస్టెంట్ ప్రొఫెసర్, కెమిస్ట్రీ
చరవాణి: 8074775036

# నేను మనిషిని....

నేను మనిషిని...
పుడమిని జయించిన వాడిని.... నేను మనిషిని
కడలిని ఈదిన వాడిని .... నేను మనిషిని
నింగిలో ఎగిరిన వాడిని .... నేను మనిషిని
సుఖ దుఃఖలు...
రాగ ద్వేషాలు...
భయభ్రాంతులు...
కోప తాపాలు...
లాభ నష్టాలు కలగలసిన .... నేను మనిషిని
కుల, మత...
జాతి, ప్రాంత...
వర్ణ, వర్గ భేదాలు కలగలసిన .... నేను మనిషిని
నేను మనిషినా...?
నేను మనిషినేనా?!



**పుస్తకాలు లేని గది**
**ఆత్మలేని దేహం వంటిది**
**- సి.సి.రో**





**DEPARTMENT OF ENGLISH**
**2021-22 Field trip to Charminar, Hyderabad**



**బేజ్జంకి శివతేజ**
బి.కామ్ (సిఏ), ఫస్ట్ ఇయర్

# కృషితో నాస్తి దుర్భిక్షం

కలకోవ అనే గ్రామంలో పుల్లయ్య, లక్ష్మి అనే దంపతులు ఉండేవారు. పుల్లయ్య కర్ర పని చేస్తుండేవాడు. వారికి ముగ్గురు కుమారులు సోమయ్య, సత్యనారాయణ, నరసింహ. మొదటి ఇద్దరు కుమారులకు పెళ్ళిళ్లు అయ్యాయి. సోమయ్య పట్టణంలో ఉండి పని చేసుకుంటున్నాడు. సత్యనారాయణ వేరేగా ఉండి కర్ర పని, పొలం పని చేసుకుంటాడు. పుల్లయ్య, లక్ష్మి దంపతులు వారి తరతరాల నుండి వస్తున్న 15 ఎకరాల భూమిని ముగ్గురు కొడుకులకు రాసి ఇద్దాం అనుకుంటారు. నరసింహా తన తండ్రితో కలసి కర్ర పని, బయటి పనులు, పొలం పనులు చేస్తుంటాడు. పుల్లయ్య మహా శివభక్తుడు. ప్రతి సోమవారం గుడిలో పూజ చేపిస్తాడు. అయితే పుల్లయ్యకు సోమవారం వేరే ఊరిలో పని వుంది. ఆ రోజు నరసింహను గుడికి వెళ్ళి పూజ చేపించు అన్నాడు. నరసింహ గుడికి వెళ్ళాడు. గుడి నుంచి ఇంటికి వస్తుండగా ఇంటి దగ్గర జనాలు గుమ్మిగూడారు ఎంటా అని చూడగా వాళ్ళ అమ్మ లక్ష్మి చనిపోయింది. పుల్లయ్య వేరే ఊరిలో వుంటే అతనికి విషయం తెలిసి ఇంటికి వచ్చాడు. నరసింహ ఏడుస్తున్నాడు. పుల్లయ్య ఆశ్చర్యానికి గురయ్యాడు. అక్కడి వాళ్ళు చూస్తుండగానే కింద పడి గుండెను పట్టుకుని చనిపోయింది అన్నారు. తల్లిని చూడటానికి సోమయ్య, సత్యనారాయణ వచ్చారు, ఏడ్చారు, దహన సంస్కారాలు అయిపోయాయి. పుల్లయ్య భార్య చనిపోయిన బాధలో నాలుగు రోజుల నుండి ఏమి తినకుండా అనారోగ్యం పాలయ్యాడు. పుల్లయ్య నరసింహ బాధ్యతను సోమయ్య, సత్యనారాయణ వాళ్ళకి అప్పగించాడు. పుల్లయ్య కొన్ని రోజులకు చనిపోయాడు.

సోమయ్య, సత్యనారాయణ కలిసి నరసింహను ఆరు నెలలు నీ దగ్గర, ఆరు నెలలు నా దగ్గర అంటూ నిర్ణయించుకున్నారు. సోమయ్య భార్యకు, సత్యనారాయణ భార్యకు నరసింహను సాదుకోవటం ఇష్టం లేదు. నరసింహ సత్యనారాయణ తన ఇంట్లో ఉండేవాడు. సత్యనారాయణ భార్య నరసింహను చీదరించుకునేది. సరిగ్గా భోజనం పెట్టేది కాదు. నరసింహ ఏమీ మాట్లాడకుండా తన అన్నతో కలసి కర్ర పనికి, ఇంట్లో పనికి, పొలం పనులు చేసుకునేవాడు. ఇలా ఆరు నెలలు గడిచాయి. సోమయ్య పట్టణంలో ఉండేవాడు. తన భార్య కూడా తిట్టి పోసుకునేది. తనకి బంగారు నగలు పిచ్చి సోమయ్య మీ అమ్మ నగలు ఎక్కడ అని హింసించేది. నరసింహకు తన తండ్రి పుల్లయ్య ఆ నగలను నీ దగ్గర ఉంచు అవసరమైనప్పుడు వాడు అని చెప్పాడు. నరసింహ వాటిని రాగి డబ్బాలో పెట్టి సంచిలో దాచి పెట్టాడు. ఆ సంచిని నరసింహ ఒక రోజు మరిచిపోయి ఇంటికి రాకుండా వాళ్ళ అన్న సోమయ్యతో వేరే ఊరు పనికి వెళ్ళాడు. అక్కడ వాళ్ళ చుట్టాల పెళ్ళికి కూడా వెళ్ళి తిరిగి వచ్చారు. అయితే నరసింహ సంచిలో ఉన్న నగలను సోమయ్య భార్య దొంగలించింది. తెల్లారి ఇంటికి వచ్చి నరసింహ స్నానం చేసి తన సంచి చూసుకుంటాడు. సంచిలో నగలు లేవు. ఇల్లు మొత్తం వెతికాడు. వదినని అడిగాడు. వదినా అమ్మ నగలు చూసావా అని, ఆమె గొడవ పడి ఇంట్లో ఉండనిచ్చింది కాకుండా మీ అమ్మ నగలతో నాకేం పని అంటూ గొడవపడి ఇంట్లో నుంచి వెళ్ళిపో అంది. తన అన్న సోమయ్య ఒక్క మాట మాట్లాడలేదు.

నరసింహ తన రెండవ అన్న సత్యనారాయణ దగ్గరికి వచ్చి ఏడ్చుకుంటూ జరిగిన విషయం చెప్పాడు. సత్యనారాయణ ఓదార్చి నేను మాట్లాడతా అని చెబుతాడు. నరసింహ ఈ విషయం మా అన్న చూసుకుంటాడు అని అనుకున్నాడు. కాని రెండు రోజుల తరువాత సత్యనారాయణ భార్యతో కలిసి పట్టణం పోయి సోమయ్య భార్యని అడుగుతారు నిజమేనా అని,

ఆమె అవును నేనే తీసా అని ఒప్పుకుంది. అప్పుడే సత్యనారాయణ తన చెడుబుద్ధిని బయట పెట్టాడు. సోమయ్య కుటుంబం, సత్యనారాయణ కుటుంబం కలిసి ఉన్న 15 ఎకరాల భూమిని తీసుకుందాం అని అంటాడు. నరసింహకు ఇదేం తెలీదు. మా అన్నయ్యలు చాలా మంచివారు అని అనుకుంటాడు. అయితే ఒక రోజు సోమయ్య, సత్యనారాయణ ఇద్దరు కలిసి నరసింహను జరిగిందేదో జరిగింది ఇలా ఇంకోసారి జరగదు తమ్ముడు అని అంటారు. తమ్ముడు నిన్ను చూసుకోవటానికి ఆర్థికంగా మేమే నష్టాల్లో ఉన్నాం. మనకి మన నాన్న (పుల్లయ్య) 15 ఎకరాలను మన పేరు మీద రాద్దాం అనుకున్నాడు కదా! ఎవరి వాటా వాళ్ళు తీసుకుందాం అని చెప్పి అందుకు నీ వేలిముద్ర కావాలి తమ్ముడు అని తీసుకుని, వాళ్ళ పేర్ల మీదే రాపించుకున్నారు. చివరికి నరసింహకు చిల్లిగవ్వ మిగల్చకుండ మొత్తం తీసుకుని నరసింహను మోసం చేస్తారు. నరసింహ ఇంట్లోకి వస్తుంటే సోమయ్య, సత్యనారాయణ కుటుంబం నరసింహతో కావాలనే గొడవ పడి ఇంటి నుండి వెళ్ళగొట్టారు. నరసింహ ఏం అయిందో కూడా తెలీదు. నడిరోడ్డు మీద నిల్చోని ఏడ్చాడు. నరసింహ కూడా నేను ఇక ఇక్కడ వుండను అని నిర్ణయించుకుని రోడ్డు మీద పక్కన ఆపిన ఒక లారీ డ్రైవర్‌ని పని అడిగాడు. ఆ డ్రైవర్ క్లీనర్‌గా పని వుంది చేస్తావా అని అన్నాడు. నరసింహ చేస్తా అన్నాడు. ఇలా రెండు నెలలు గడిచాయి. నరసింహ మొహం మారిపోయింది. సన్నబడి పోయాడు. ఒక రోజు ఆ లారీ ఖమ్మంలో కాల్వోడ్డు దగ్గర ఆగింది. నరసింహ లారీని కడుగుదాం అని నయబజార్ ప్రభుత్వ పాఠశాలలో బోరింగ్ పంపు నీళ్ళు పట్టి బకెట్లను తీసుకుని రోడ్డు దాటుతున్నాడు. అప్పుడే ఎండకి కళ్ళు తిరిగి కింద పడ్డాడు.

అప్పుడే అటుగా వెళ్తున్న ఒక డాక్టర్ ఆయన పేరు నారాయణ డాక్టర్ అక్కడ ఆయన పెద్ద డాక్టర్ గారు అని పిలుస్తారు. నారాయణ డాక్టర్ నరసింహను చూసి తనని క్లినిక్ తీసుకువెళ్తాడు. చికిత్స చేసి టాబ్లెట్స్ ఇచ్చి వేసుకో అన్నారు. నరసింహ చాలా నీరసంగా ఉన్నాడు. నారాయణ డాక్టర్ గారు నరసింహకు అన్నం పెట్టించారు. నరసింహ తన బాధను తట్టుకోలేక నారాయణ డాక్టర్‌కి మొత్తం విషయం ఏడ్చుకుంటూ చెప్తాడు. నారాయణ డాక్టర్ గారికి జాలి గుండె నరసింహను చూసి నువ్వు చాలా మంచి వాడిలా వున్నావు. ఏడవకు నీకొక పని చెప్తా చేస్తావా అని అడుగుతాడు. నరసింహ చెప్పండి డాక్టర్ గారు అని అడుగుతాడు. నారాయణ డాక్టర్ గారు నేను ఈ క్లినిక్ చెప్పి మూడు సంవత్సరాలైంది. నువ్వు నా దగ్గర పని చేస్తావా. నేను నిన్ను చూసుకుంటాను. చదివిస్తాను. నా దగ్గర ఉంటావా అని చెప్తాడు. నరసింహకు ఏం అర్థం కాదు. నరసింహ నువ్వు నా దగ్గర వుంటే నీకు మంచి లైఫ్‌ని ఇస్తాను అన్నారు.

నరసింహ శివయ్యను (దేవుడిని) తలచుకుని, ఆ లారీ డ్రైవర్ దగ్గరికి వెళ్ళి నేను మీ దగ్గర పని మానేస్తున్నాను అని, నారాయణ డాక్టర్ గారితో కూడా మాట్లాడిస్తాడు. ఆ లారీ డ్రైవర్ సరే అండి డాక్టర్ గారు అని వెళ్ళిపోయాడు. నరసింహ నారాయణ డాక్టర్ గారిని గురువు అనుకున్నాడు. డాక్టర్ గారిని గురువు గారు అని పిలుస్తూ ఉన్నాడు. ఇలా తొమ్మిది సంవత్సరాలుగా ఆయన దగ్గరే వుండి క్రమశిక్షణ, ఎలా మాట్లాడాలి, నైతిక విలువలు, అన్ని నేర్చుకున్నాడు. వైద్యం ఎలా చేయాలి, ఎలా నేర్పించాలి అని తెలుసుకుని నరసింహ వైద్యం, ఆయుర్వేద విద్య బాగా అభ్యసించాడు. నరసింహ ఒక గొప్ప శిష్యుడిగా వున్నాడు. అయితే ఒక రోజు నరసింహ సోమవారం గుడికి వెళ్ళి తన గురువుకి ప్రసాదం ఇచ్చాడు. నారాయణ డాక్టర్ గారు, నరసింహ తొమ్మిది సంవత్సరాల నుండి నా దగ్గరే వున్నావు. ఇక నుంచి నువ్వు కూడా ఒక ఆర్ఎంపి డాక్టరువే నువ్వు కూడా సొంతంగా సంపాదించుకోవాలి. అందరికి వైద్యం చేయాలి.

నువ్వు వేరే దగ్గర క్లినిక్ పెట్టు అని చెప్పాడు. నరసింహ గురువు గారికి కాళ్ళు మొక్కి దీవించండి అని చెప్పి నరసింహను కౌగిలించుకున్నారు. నరసింహ అదే ఊరిలో ఖమ్మంలో పెద్దతండా ఆర్టీసీ కాలనీ దగ్గర లక్ష్మీ ఫస్ట్‌ఎయిడ్ సెంటర్ అని క్లినిక్ పెట్టి నరసింహ ఆ ఊర్లో జనాలకు వైద్యం చేస్తున్నాడు. నరసింహకు పేరు ప్రతిష్టలు పెరిగాయి. తను సొంతంగా స్థలం కొని ఇల్లు కట్టుకున్నాడు. బాగా సంపాదించాడు. ఒక సంవత్సరం దాటింది.

కలకోవలో ఉన్న తన అన్నలు, సోమయ్య, సత్యనారాయణ తమ్ముడి అడ్రస్ కనుక్కుని నరసింహ క్లినిక్‌కి వస్తారు. నరసింహ తనకి జరిగిన అన్యాయాన్ని పట్టించుకోకుండా ఎవరైతే వెళ్ళగొట్టారో, వాళ్ళే నన్ను వెతుక్కుంటూ వచ్చారు అని

ఆనంద పడ్డాడు. సోమయ్య, సత్యనారాయణ 'బాగున్నావా తమ్ముడు' అని తమ్ముడు మమ్ముల్ని క్షమించు అని నమస్కరించారు. నరసింహ అన్నయ్య వద్దు అన్నయ్య అంటూ కౌగిలించుకున్నాడు. సోమయ్య, సత్యనారాయణకు తన ఇంట్లోకి రమ్మని రెస్ట్ తీసుకోండి అన్నాడు. ఆ రోజు రాత్రి సోమయ్య, సత్యనారాయణ ఏడ్చుకుంటూ నరసింహకు విషయం చెప్పారు.

సోమయ్య కుటుంబం ఉన్న భూమిని అమ్మి ఆర్థిక నష్టం జరిగి ఊరి నిండా అప్పులు చేసి రోడ్డున పడి ఊరి నుండి పారిపోయి భయంతో ఉన్నారు. సత్యనారాయణ కుటుంబం ఆర్థికంగా బాగానే వున్న మానసికంగా నష్టపోయారు ఉన్న భూమిని, పొలాన్ని అమ్ముకుని తన భార్యకు జబ్బు చేసి హస్పిటల్ చుట్టు తిరుగుతున్నాడు.

నరసింహను నువ్వే మాకు దిక్కు సాయం చేయి అని సోమయ్య, సత్యనారాయణ అడిగారు. నరసింహ వెంటనే తెల్లారి లేచి సత్యనారాయణ భార్య అంటే వదినకి ఎంత ఖర్చు అయిన పర్వాలేదు నేను పెడతా అని అక్కడ పెద్ద హాస్పిటల్‌కి మార్చి అక్కడ డాక్టర్లతో మాట్లాడి చికిత్సకి మొత్తం మందులు అన్ని తీసుకున్నాడు. ఆమెకు నెలలో ఆరోగ్యం నయం అయితది అని డాక్టర్లు చెప్తారు. సోమయ్యను తీసుకుని వాళ్ళ పట్టణానికి పోయి ఆయన చేసిన అప్పులు అన్ని తీర్చి ఆ ఊర్లోనే ఒక వ్యాపారం పెట్టించాడు. ఇలా అంతా మంచి జరిగిన మూడు నెలలు తరువాత సోమయ్య, సత్యనారాయణ కుటుంబాలు కలిసి నరసింహకు పెళ్ళి సంబంధం చూసి పెళ్ళి చేస్తారు. నరసింహకు తన అన్నల కన్న ఎక్కువ ఆస్తి, సంపద ఉన్న కానీ గర్వం లేదు. ఎందుకంటే స్వయంకృషి చేసాడు కాబట్టి.

నీతి: మనకు చేసింది అన్యాయమే అయినా... మనం మాత్రం మంచే చేయాలి.




National science day celebrations
C V Raman Memorial Lecture by Sri. M. Rambabu, Retd. HOD,
Department of Physics,
SR&BGNR Government Arts & Science College, Khammam
By Department of Physics
Date: **28-02-2022**

**డా. బి.వి. రెడ్డి**
అసోసియేట్ ప్రొఫెసర్,
పొలిటికల్ సైన్స్

# రోమన్ రాజనీతి తత్వము

**పరిచయము:**

అరిస్టాటిల్ తరువాత గ్రీకు తత్వం, గ్రీకు నాగరికతల స్థానంలో రోమన్ రాజనీతి భావాలు, సంస్థలు రోమన్ సామ్రాజ్యంతో పాటు క్రమంగా రూపొందాయి. అయితే గ్రీక్ భావాలకు, రోమన్ భావాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. గ్రీకు రాజనీతి భావాలు నగర రాజ్యాలకే పరిమితమైనాయి. ప్లేటో, అరిస్టాటిల్‌లు గొప్ప రాజనీతి తత్వవేత్తలే అయినప్పటికీ, వారి భావాలు గ్రీన్ నగర రాజ్య పరిధిని దాటి పోలేదు. విశాల రోమన్ సామ్రాజ్యానికి గ్రీకు రాజనీతి భావాలు సరిపోలేదు. గ్రీకుల మాదిరిగా రోమన్ రాజనీతి తత్వవేత్తలు తాత్విక ఊహాగానాలు చేయలేదు . రోమన్ భావాలు ప్రధానంగా అనుభవ పూర్వకమైనవిగా, వాస్తవికమైనవిగా, చట్టబద్ధమైనవిగా రూపొందినాయి. అందువల్లనే ప్రపంచ వ్యాప్తమైన మహా సామ్రాజ్యాన్ని రోమన్లు రూపొందించుకోగలిగినారు.

**రోమన్ సామ్రాజ్యం :**

క్రీస్తు పూర్వం 1000 సంవత్సరాలకు పూర్వం ఎట్రస్కిన్‌లనే ఆర్యేతర జాతి, లాటిన్ అనే ఆర్య జాతుల సమ్మేళనంగా రూపొందిన ప్రజానీకం రోమ్ నగర రాజ్యాన్ని ఏర్పరచుకుంది. క్రమంగా క్రీస్తు పూర్వం 31 నాటికి రోమ్ ఒక మహా సామ్రాజ్యంగా విస్తరించింది. ఆగస్టస్ చక్రవర్తి మొదలుకొని కానిస్టాంటైన్ చక్రవర్తి వరకూ నడిచిన సుదీర్ఘ కాలంలోని మొదటి రెండు శతాబ్దాలను రోమన్ సామ్రాజ్య చరిత్రలో స్వర్ణయుగంగా పరిగణించవచ్చు. ఆనాడు గ్రీకు సంస్కృతిని సొంతం చేసుకుని, రోమన్ సంస్కృతి నూతన రూపాన్ని సంతరించుకున్నది. పరిపాలనా వ్యవస్థ స్థిరంగా ఉండటం వల్ల వర్తక వ్యాపారాలు, కళలు అభివృద్ధి చెందాయి.

**రోమన్ రాజనీతి తత్వ లక్షణాలు:**

రోమన్ రాజనీతి తత్వం నిజానికి ఎలాంటి నూతన భావాలను సృష్టించలేదు. గ్రీక్ రాజనీతి తత్వవేత్తలతో రోమన్ భావాలను మనం సరిపోల్చడం సాధ్యంకాదు. ప్లేటో, అరిస్టాటిల్‌లకు ధీటైన తత్వవేత్తలను రోమన్ నాగరికత రూపొందించలేకపోయింది. అయినప్పటికీ, రోమన్ రాజనీతి మనకు కొన్ని ముఖ్య విషయాలను అందించింది. న్యాయ పాలన, సార్వజనీన పౌరత్వం, సర్వమానవ సౌభ్రాతృత్వం, రోమన్ న్యాయం వాటిలో ముఖ్యమైనవి. వీటిలో రోమన్ న్యాయం విశ్వవిఖ్యాతి చెందింది. అది నేటికీ ఫ్రాన్స్, జర్మనీ, హాలాండ్ మొదలైన దేశాలలో కొద్దిపాటి మార్పులతో అమలులో ఉంది .

రోమన్ తత్వవేత్తలు రాజనీతి ఆలోచనల కంటే, రాజకీయ, వ్యవస్థాపరమైన అంశాలకు అంటే సంవర్ధక న్యాయం, సార్వభౌమాధికారం, న్యాయ పాలన, అధికారాల దత్తత పద్ధతి, పౌరుల వ్యక్తిగత హక్కులు మొదలైన వాటికి ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చారు. ఇవి రోమన్ తత్వవేత్తలు భావి యుగాల వారికి అందించిన అమూల్యమైన రాజనీతి భాగాలుగా పేర్కొనవచ్చు.

**రోమన్ న్యాయం:**

నాగరిక ప్రపంచానికి రోమ్ సామ్రాజ్యం అందించిన అమూల్య భావన రోమన్ న్యాయం. క్రీస్తు పూర్వం ఐదవ శతాబ్దంలో మొదటిసారిగా నాటి సాంప్రదాయిక శాసనాలు లిఖితరూపంలో క్రోడీకరించబడినాయి. ఈ శాసనాలను 12

కొయ్య పలకలపై వ్రాసి, ప్రజలందరికీ అవి తెలియడానికి వాటిని బహిరంగ ప్రదేశాలలో వ్రేలాడదీసేవారు. పౌరులందరికీ ఎట్లాంటి విచక్షణ లేకుండా ఒకే విధమైన చట్టాన్ని వర్తింపచేయడం రోమన్ న్యాయం విశిష్టత.

రోమన్ న్యాయం క్రమంగా విస్తరించినప్పటికీ దానికీ ఒక సుస్థిర రూపం కల్పించింది జూస్టేనియన్ చక్రవర్తి. మొదట ప్రకటించిన ద్వాదశ పలకలలోని శాసనాలు సామ్రాజ్యం విస్తరించిన కొద్దీ ఏర్పడిన నూతన సమస్యలను పరిష్కరించడంలో అశక్తం కావడంతో మరికొన్ని శాసనాలను రూపొందించవలసిన అవసరం ఏర్పడింది. జూస్టేనియన్ కాలంనాటికీ వీటి సంఖ్య విపరీతంగా పెరగడమే కాకుండా, వాటిలో కొన్ని పరస్పర విరుద్ధంగా ఉండటంతో వాటిని పరిష్కరించి క్రోడీకరించడానికి జూస్టేనియన్ చక్రవర్తి ఒక న్యాయమూర్తుల బృందాన్ని నియమించినాడు. ఈ సంఘం చేసిన కృషి ఫలితంగా రోమన్ శాసనాలకు ఒక సంఘటిత సంహిత రూపం ఏర్పడింది.

ఆ తర్వాత కొన్ని క్లిష్ట వివాదాల తీర్పులలో న్యాయ శాసనాలను వ్యాఖ్యానించిన తీరుతెన్నులను స్పష్టం చేయడానికి అట్లాంటి తీర్పులను కూడా సంకలనం చేయడం జరిగింది. ఈ సంకలన గ్రంథమే ' న్యాయ సారాంశ" (Law Digest) అని పిలవబడింది. ఈ సంఘంలో పాల్గొన్న ట్రైబోనియస్ అనే న్యాయ శాస్త్రవేత్త న్యాయవాదుల సౌకర్యం కోసం శాసనాలను సరళ రూపంలో సంక్షిప్తం చేసి ఒక గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంతో పాటు వచ్చిన ఇతర రచనలు కూడా తరువాత ఏర్పడిన పాశ్చాత్య న్యాయ వ్యవస్థ, నిర్మాణానికి మార్గదర్శకాలైనాయి.

**పొలీబియస్ (క్రీ.పూ. 201-120):**

రోమన్ రాజనీతి తత్వవేత్తలలో పొలిబియస్ ప్రథమునిగా గుర్తింపు పొందాడు. రోమన్లు మాసిడోనియాను జయించినప్పుడు పొలీబియస్‌ను వారు గ్రీకు యుద్ధ ఖైదీగా తమ వెంట తీసుకువెళ్లారు. అతడు రోమ్ స్థిరనివాసం ఏర్పరచుకుని రోమన్ సంస్థలను విశ్లేషించాడు.

**1. ప్రభుత్వాల వర్గీకరణ:**

పొలీబియస్ ప్రభుత్వాలను వర్గీకరించడంలో అరిస్టాటిల్‌ను అనుసరించాడు. ప్రభుత్వాలను మంచి ప్రభుత్వాలు, చెడ్డ ప్రభుత్వాలుగా వర్గీకరించాడు.

| క్ర.సం. | మంచి ప్రభుత్వాలు | చెడ్డ ప్రభుత్వాలు |
|---|---|---|
| 1. | రాచరికం | క్రూర పాలన |
| 2. | కులీన పాలన | అల్పజన పాలన |
| 3. | ప్రజాస్వామ్యం | మూకస్వామ్యం |

అరిస్టాటిల్ లాగే పొలీబియస్ కూడా వరుస క్రమంలో ప్రభుత్వాలు మారతాయని భావించాడు. ప్రతి ప్రభుత్వం తనలోనే తన వినాశన బీజాలను కలిగి ఉంటుంది. ఈ భావన ఆధారంగానే ప్రభుత్వాలు రూపాంతరం చెందుతాయని పొలీబియస్ విశ్వసించినాడు.

**రోమన్ రాజ్యాంగం:**

పొలీబియస్ రోమన్లకు ఒక ఉత్తమ రాజ్యాంగాన్ని రూపొందించాడు. రాచరికం, కూలీన పాలన, ప్రజాస్వామ్య భావాలు కలిగినవిగా ఉన్న ఈ రాజ్యాంగం పొలీబియస్ దృష్టిలో ఉత్తమ రాజ్యాంగం. ఈ రాజ్యాంగం అన్ని విప్లవాలను, రాజకీయ అస్థిరతలను తట్టుకుంటుందని పొలీబియస్ నమ్మినాడు. రోమన్లకు అట్లాంటి రాజ్యాంగం ఆనాటికే అమలులో ఉంది. ఉదాహరణకు కౌన్సిల్‌లో రాచరిక లక్షణాలు, సెనేట్‌లో కూలీనులు, సాధారణ సభలో ప్రజాప్రతినిధులు ఉండేవారు. ఈ మూడు సంస్థలు ఒకదాని అధికారాన్ని మరొకటి నియంత్రిస్తాయి. అందువల్ల అధికార దుర్వినియోగానికి, విప్లవాలకు అవకాశం ఉండదని పొలీబియస్ భావించాడు.

**సిసిరో (క్రీ. పూ. 106-43):**

రోమన్ తత్వవేత్తలలో అగ్రగణ్యుడు సిసిరో పాలీబియస్ మరణించిన శతాబ్దం తరువాత క్రీస్తు పూర్వం 106 సంవత్సరంలో జన్మించాడు. ఎథెన్స్, ఇతర గ్రీక్ విద్యా కేంద్రాలను సందర్శించి, అనేక జాతులతోనూ, వారి నాగరికతలతోనూ సంబంధాలను ఏర్పరుచుకున్నాడు. రోమన్ న్యాయ శాస్త్రాన్ని అభ్యసించాడు. ఎథెన్స్ తత్వ శాస్త్రాన్ని అభ్యసించి ప్రముఖులతో కలిగిన పరిచయాలతో తన తాత్విక భావాలను మెరుగుపరచుకున్నాడు. ఆ కాలంలో ఆయన గొప్ప న్యాయవాదిగా ప్రసిద్ధి చెంది, అనేక పదవులు నిర్వహించాడు. రోమ్ లోనూ, ఇతర రాష్ట్రాలలోనూ ట్రాన్స్‌లేట్ పనిచేశాడు. ఒక సంవత్సర కాలం అజ్ఞాతవాసం గడిపి క్రీస్తు పూర్వం 43 వ సంవత్సరంలో మరణించాడు. ఆనాడు రోమన్ రాజకీయ వ్యవస్థ అనిశ్చితికి లోనై, సైన్యాధిపతులు అధికారం కోసం పోరాడుతూ ఉండేవారు. అంతవరకూ అమలులో ఉన్న మిశ్రమ రాజ్యాంగం సమర్ధవంతంగా పనిచేయలేక పోయింది. ఆ వ్యవస్థను సరిదిద్దడానికి సిసిరో ప్రయత్నించాడు.

**1. సిసిరో రచనలు:**

1. డి రిపబ్లికా (De Republica or The Republic)
2. డి లెజిబస్ (De Ligibus or The Laws)
3. డి అఫిషియస్ (De Officuis or The Officer)

**2. రాజ్య భావన:**

ప్లేటో, పాలీబియస్, స్థాయిక్ తత్వవేత్తల ప్రభావం సిసిరోపై చాలా ఉంది. సిసిరో ఉద్దేశ్యంలో రాజ్యం వ్యక్తి కంటే ముందే ఏర్పడింది. (State is prior to the individual) అనగా వ్యక్తి ఉనికి రాజ్యంలోనే సాధ్యమవుతుందని దీని భావం. ("The state was an assemblage of many associated by consent to law and by community of interest".) రాజ్యం సమాజం వేర్వేరు సంస్థలు. సమాజం రాజ్యం కంటే ముందే ఆవిర్భవించింది. రాజ్యాధికారం ప్రజల సమిష్టి అధికారంపై ఆధారపడి ఉంటుంది. రాజ్యంలో సార్వభౌమాధికారం ఏదో ఒక వ్యక్తి లేదా సంస్థలో ఉంటుంది. ఈ అధికారం ప్రజాసమితి నుండి ఏర్పడుతుంది. అయితే సార్వభౌమాధికారి నిర్ణయమే తుది నిర్ణయమని సిసిరో పేర్కొన్నాడు.

**3. రాజ్యాంగాల వర్గీకరణ:**

ప్లేటో లాగే సిసిరో కూడా ప్రభుత్వాలను అనేక రకాలుగా వర్గీకరించాడు. అవి ప్రధానంగా రెండు రూపాలలో ఉంటాయి. అవి: ఒకటి మంచి రూపాలు రెండు. వికృత రూపాలు.

| క్ర.సం. | మంచి ప్రభుత్వాలు | చెడ్డ ప్రభుత్వాలు |
|---|---|---|
| 1. | రాచరికం | క్రూర పాలన |
| 2. | కులీన పాలన | అల్పజన పాలన |
| 3. | ప్రజాస్వామ్యం | మూకస్వామ్యం |

ప్రతి ప్రభుత్వ రూపం పతనం చెంది కాలక్రమంలో మరొక రూపానికి పునాదులు వేస్తుంది. ఇవన్నీ వరుస క్రమంలో ఒకటి తర్వాత మరొకటి ఏర్పడతాయి. రోమన్లు అనుసరిస్తున్న మిశ్రమ రాజ్యాంగం ఉత్తమమైనదని సిసిరో భావించాడు. మిగిలిన వాటిలో రాచరికం ఆచరణయోగ్యమైనదని ఆయన అభిప్రాయపడినాడు.

**4. ప్రకృతి న్యాయం:**

ప్రకృతి న్యాయాన్ని వివరించడంలో సిసిరో చాలా విశాల దృక్పథాన్ని కనబరచినాడు. ప్రకృతి న్యాయం సార్వజనీనమైనది. ఇది అన్ని ప్రాంతాలకూ వర్తిస్తుంది. ప్రకృతి న్యాయం నుంచే ఇతర న్యాయాలు, చట్టాలు రూపొందాలి. అన్ని చట్టాలకు మూలం నైతికత. చట్టం హేతువుపై ఆధారపడాలి. చట్టాలు సమానత్వాన్ని పెంపొందించాలి. అందరికీ చట్టాలు సమానంగా

వర్తించాలి. రోమన్లను ఉద్దేశిస్తూ సిసిరో ఇలా అన్నాడు. ("Let the Romans if they wish to be just restoring what they have ceased from other people and sink back to the state of poverty and wretchedness from which their conquests raised them".) సిసిరో ప్రతిపాదించిన ఈ భావన గ్రీకుల భావాలకు కొంత భిన్నంగా కనిపిస్తుంది. ఎందుకంటే గ్రీకులు తాము ఇతరుల కంటే ఉన్నత స్థాయిలో వున్నామని భావించేవారు.

ప్రపంచ రాజ్యం ఏర్పడాలని, ప్రజలందరూ ఆ రాజ్యంలో పౌరులుగా ఉండాలని, వారి మధ్య సమానత్వం ఉండాలని సిసిరో ఆశించినాడు. అయితే, ప్రజలు రాజ్యం పట్ల భేషరతుగా విధేయత చూపించనవసరం లేదని, చట్టాలు వారి భావాలకు అనుగుణంగా లేకపోతే ప్రజలు వాటిని వ్యతిరేకించవచ్చునని సిసిరో పేర్కొన్నాడు.

**సిసిరో రాజనీతిలోని ముఖ్య భావాలు:**

**1. రాజ్యంలో ప్రజలే తుది న్యాయ నిర్ణేతలు.**

**2. అధికారాన్ని చట్టాలు నిర్దేశించిన పద్ధతిలోనే చెలాయించాలి.**

**3. నైతిక కారణాల వల్లనే రాజ్యం తన అధికారాన్ని సమర్థించుకోవాలి.**

**ముగింపు:**

రోమన్ రాజనీతి భావాలు సువిశాల రోమన్ సామ్రాజ్య సుస్థిరతకు అవసరమైన రాజకీయ సంస్థల నిర్మాణానికి, పరిపాలనా వ్యవస్థలకు ప్రాధాన్యమిచ్చాయి. అందుకే రోమన్ రాజనీతి తత్వం గ్రీకు రాజనీతి తత్వం నుంచి వేరుపడింది. మొత్తంమీద, యూరోప్ ప్రజల సంస్కృతికి, రాజకీయ సంస్థలకు గ్రీక్, రోమన్ భావాలే మూలము. అందుకే యూరోపియన్ నాగరికతకు గ్రీక్ విజ్ఞానాన్ని ఆత్మగానూ, రోమన్ వ్యవస్థ కౌశలాన్ని శరీరంగానూ భావించవచ్చు.



NCC Marchpast  Dt:26.01.2022

**కె. దీపక్**
బి.ఏ, ఫస్ట్ ఇయర్

# చేసిన పొరపాట్లకు వీడ్కోలు... చేయాల్సిన పొరపాట్లకు స్వాగతం

నేను, కె. దీపక్ బి.ఏ., ఫస్ట్ ఇయర్ చదువుత్నాను. అది ఎస్సార్ అండ్ బిజీయన్నార్ డిగ్రీ కాలేజ్. ఈ సంవత్సరం 2021లో ఇంటర్ సెకండ్ ఇయర్ పూర్తి చేశాను. అదీ లాక్‌డౌన్ కాలంలోనే. అలాగే ఈ సంవత్సరంలో లాక్‌డౌన్ వల్ల చాలా మంది చాలా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంకా చెప్పాలంటే చాలా మంది విద్యార్థులు చదవలేకపోయారు. ఆన్‌లైన్ తరగతుల వల్ల నేను కూడా ఇబ్బందిపడ్డాను. చాలా వరకు పాఠాలు అర్థం కాక పరీక్షలకు సరిగా చదవలేదు.

అలా మళ్ళీ డిగ్రీలో రిపీట్ చేయకూడదు అని నిర్ణయించుకున్నాను. సమయాన్ని వృధా చేసుకుని మళ్ళీ అలాంటి పొరపాటు చేయదలుచుకోలేదు. చాలా మంచి మార్కులతో డిగ్రీ పూర్తి చేయగలననే నమ్మకంతో ఉన్నాను. అలాగే పై చదువులను కూడా విజయవంతంగా పూర్తి చేస్తాను.

**టి. సంపత్ కుమార్**
బి.ఏ, ఫస్ట్ ఇయర్

# కాలానికి నా లేఖ

ప్రియమైన మిత్రమా...

నా ప్రియమైన మిత్రమా... ఓ కాలమా.. అంతా కుశలమేనా... నేను కుశలమే.!

నేను నిన్ను ఎంతగానో వృధా చేశాను. కాలం ఎంత ముఖ్యమైనదో అని కాలం అయిపోయాకా గాని తెలీదు. నా చిన్ననాటి నుండి నాకు ఇప్పటి వరకు 18 సంవత్సరాలు నిండినాయి. కానీ, నాకు ఎలా గడిచాయి అని అర్థం కాలేదు. ఒక రోజు నాకు అర్థమైంది. ఏ రోజు చేయవలసిన పని ఆ రోజు చేస్తే మనం కొత్త విషయాల పట్ల ఆత్రుత కలుగుతుంది. కాని నేను నిర్లక్ష్యంతో తరువాత చేస్తానులే అని, పక్కనబెట్టి వదిలేసేవాడిని. అదే ఇప్పుడు నాకు ఇబ్బంది కలిగిస్తుంది. ఏ రోజు చెప్పిన పాఠం ఆ రోజు మళ్ళీ ఇంటికి వెళ్ళిన తరువాత రివిజన్ చేసుకుని తరువాత రోజు పాఠాన్ని చూసుకోవాలి. నాకు ఈ నా జీవిత కాలంలో డిగ్రీకి వచ్చినాక దాని ప్రభావం కనిపిస్తుంది. ఇప్పటి నుండైనా నా యొక్క ప్రతి నిమిషాన్ని నా చదువుకి, నా లక్ష్యానికి సమర్పిస్తానని నేను ప్రమాణం చేస్తున్నాను.

ఇట్లు

నీ మిత్రుడు...

**కె. కావేరి**
బి.ఏ, ఫస్ట్ ఇయర్

# చేసిన పొరపాట్లకు వీడ్కోలు

ఈ ఏడాది నేను చేసిన పొరపాట్లు – స్నేహితులతో మాట్లాడటం, పుస్తకంతో గడపకపోవటం, నా కాల పరిమితిని అనవసరమైన వాటికి ఉపయోగించడం. ఇక నుండైన నా సమయాన్ని పుస్తకాలతో, కొత్త అంశాలు తెలుసుకోవడంలో ఉ పయోగించాలని అనుకుంటున్నాను. సమయాన్ని వృధా చేయడంతో నేను చదువులో వెనుకబడిపోయే అవకాశం ఉంది. కనుక సమయాన్ని వృధా చేయకూడదని నిర్ణయించుకున్నాను. చదువు పరంగా ఏ సందేహం వచ్చినా అధ్యాపకులను సంప్రదించి, నాకు వచ్చిన సందేహాలను నివృత్తి చేసుకుని, ఇంకా చాలా విషయాల గురించి తెలుసుకుంటాను.

**బి. రాజేశ్వరి**
బి.ఏ (హెచ్‌పిసిఏ)

# చేసిన పొరపాట్లకు వీడ్కోలు

గడచిన కాలం

ఆర్యా!

విషయం: నేను అనగా బి. రాజేశ్వరి గడచిన కాలం అనగా 2021 సంవత్సర మంతయూ తెలిసి, తెలియక ఎన్నో విషయాల నందు పొరపాట్లు చేసియున్నాను. చేసిన పొరపాట్లకు ఎవరైనా ఫలితం అనుభవించక తప్పదు.

కనుక, ఇప్పటి 2021 సంవత్సరంలో ఎన్నో విషయాలలో తెలిసి తెలియక పొరపాట్లు చేసిన దానికి ఇప్పుడు నూతనంగా రాబోతున్న 2022 నూతన సంవత్సరంలో గత సంవత్సరంలో చేసిన పొరపాట్లుకు వీడ్కోలు తెలియజేస్తూ... నూతన సంవత్సరం వాటి యందు క్షమాపణ పొందుతూ.. ఇక నూతన సంవత్సరంలో నూతన అలవాట్లు అలవర్చుకుని మంచి పనులు చేయుటకు ప్రయత్నిస్తాను. కావున నా యందు దయ వుంచి నూతన సంవత్సరంలో మంచి అవగాహన నాకు దయచేయమని కాలాన్ని కోరుచున్నాను.

ఇట్లు

నీ విధేయురాలు

**కె. దివ్య**
బి.ఏ (హెచ్ఇపి), ఫస్ట్ ఇయర్

# చేయాల్సిన పొరపాట్లకు స్వాగతం

నేను జన్మించిన దగ్గర నుంచి ప్రతి రోజు నాకు ఒక కొత్త అనుభవాన్ని నేర్పించింది. ఒక సంవత్సరం గడిచింది అంటే ఇంకొక సంవత్సరంలోకి ప్రవేశించాలి అని అర్థం. గడిచిన సంవత్సరాలు అన్ని కూడా కొంచెం కష్టం, కొంచెం ఇష్టంగా ఉన్నాయి. ఒక సంవత్సరానికి 365 రోజులు ఉన్నాయి. రోజుకు 24 గంటలు సమయం ఉంటుంది. సంవత్సరం అంతా చూస్తే 8,760 గంటలు మనం వినియోగించాం. మనకు ఇంత సమయాన్ని ఒక సంవత్సరం మనకు ఇస్తుంది. నేను ఇన్ని సంవత్సరాలలో ఎన్నో తప్పులు చేశాను. తెలిసి కొన్ని తప్పులు చేస్తే, తెలియక మరికొన్ని తప్పులు చేశాను. నాకు ఈ సంవత్సరం ఎన్నో గుణపాఠాలు నేర్పించింది. ఇక నుంచి అయినా తెలిసి తెలిసి తప్పులు చెయొద్దు అని అనిపించింది. ఈ సంవత్సరంలో నాకు కొన్ని తీపి జ్ఞాపకాలతో పాటు చేదు అనుభవాలు కూడా ఎదురయ్యాయి. నా తప్పులు అన్నిటికి కూడా మనస్ఫూర్తిగా క్షమించమని వేడుకుంటున్నాను. గత సంవత్సరంలో చేసిన తప్పులు ఏమి కూడా మళ్ళీ నూతన సంవత్సరంలో చేయను. తెలిసి మాత్రం తప్పు చేయను. ఇంకా నా పొరపాట్లను క్షమించి నన్ను ఇంకొక సంవత్సరంలోకి ప్రవేశించటానికి అనుమతి ఇస్తున్నందుకు మీకు నా కృతజ్ఞతలు.

**పి. సాయి ప్రియాంక**
బి.ఏ (హెచ్ఇపి), ఫస్ట్ ఇయర్

# చేసిన పొరపాట్లకు వీడ్కోలు

నా పేరు సాయి ప్రియాంక, నేను డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాను. నేను ఈ సంవత్సరం అనగా 2021 ఏడాది ఎన్నో పొరపాట్లు చేశాను. మా అమ్మనాన్నలని బాధ పెట్టాను. నేను తెలిసి తెలియక చేసిన పొరపాట్లను ఇంతటితో ముగించి, రానున్న కొత్త సంవత్సరంలో ఎలాంటి పొరపాట్లు చేయకుండా ఉంటానని మాట ఇస్తున్నాను. ఈ సంవత్సరంలో నేను అంతగా ఏలాంటి పొరపాట్లు చేయలేదు. కానీ, నాకు నేను తెలియకుండా చేసిన పొరపాట్లు ఉండవచ్చు. వాటిని కూడా ఇంకోసారి అలాంటి పొరపాట్లు మళ్ళీ మళ్ళీ చేయకుండా చూసుకుంటా. నా పొరపాటుతో ఎవరినీ బాధ పెట్టను. తెలియకుండానే కొంతమందిని స్నేహితులను చేసుకున్నాను. వాళ్ళకి కూడా నేను దూరంగా ఉండాలని అనుకుంటున్నాను. చివరిగా నేను చెప్పాలనుకున్నది, ఈ సంవత్సరంలో నేను చేసిన అన్ని పొరపాట్లకు ముగింపు పెట్టి (వీడ్కోలు), కొత్త సంవత్సరం నుంచి ఎలాంటి పొరపాట్లు చేయకుండ ఉంటాను.

**కె. శిరీష**
బి.ఏ (హెచ్‌పిపి), ఫస్ట్ ఇయర్

# చేసిన పొరపాట్లకు వీడ్కోలు

నేను నా జీవితంలో అనేక పొరపాట్లు చేయడం జరిగింది. నాకు తెలియకుండానే నేను అనేక పొరపాట్లు చేయడం, అందులో నా స్నేహితులను నా పొరపాట్ల వలన బాధకు గురిచేయడం జరిగింది. నేను చేసిన పొరపాట్లు వలన ఇతరులను కష్ట పెట్టడం జరిగింది. అందరం పొరపాట్లు చేయడం సహజం. అందులో కొందరు మాత్రమే నిజాయితీగా తమ పొరపాట్లను ఒప్పుకోవడం జరుగుతుంది. చేసిన తప్పులను నిజాయితీగా ఒప్పు కోవడం మంచి లక్షణం. కానీ చేసిన తప్పులను ఒప్పుకోకపోవడం చేసిన పొరపాటుగా గుర్తించడం. నేను అనేక తప్పులు చేయడం జరిగింది. అందులో కాలేజికి సరిగా రాకపోవడం. తప్పులు అనేవి అందరూ చేస్తుంటారు. తప్పులు చేయడం వలన మనం అందరి ముందు చెడ్డగా అవ్వడం జరుగుతుంది. అందుకని చేసిన తప్పులను మనం నిజాయితీగా ఒప్పుకోవడం చాలా మంచిది.

అందుకే అందరూ చేసిన పొరపాట్లు అంగీకరించడం. దాని వల్ల వాళ్ళే మంచి నడవడికతో రావడం జరుగుతుంది. అందుకే దీనిని “ సత్యమేవ జయతే” అని చెప్పడం. ఎప్పుడు సత్యమే మాట్లాడడం. ఈ విధంగా సత్యం మాట్లాడడం వల్ల మనం పొరపాట్లు అనేవి చేయం. ఈ విధంగా చేసిన పొరపాట్లకు వీడ్కోలు చెప్పడం జరుగుతుంది.

**జి. స్నేహ**
బి.ఏ (హెచ్‌ఇపి), ఫస్ట్ ఇయర్

# కాలానికి ఓ లేఖ

కాలం మిత్రమా!

మళ్ళీ రాని, తిరిగి రాని కాలమా! నా నేస్తమా, నీకు నా వందనాలు... నువ్వు వెళ్తూ... ఈ సంవత్సరంలో ఎన్నో విడదీయలేని బంధాల్నీ తెంచుతూ... కలిపేస్తూ... ఎన్నో జ్ఞాపకాలన్నీ, గుణపాఠాల్నీ మాకందరికి నేర్పి వెళ్తున్నందుకు నాకు చాలా బాధగాను మరియు ఆనందంగాను ఉంది. నువ్వు నీ కాలంలో ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో అనే అంశం మీద కూడా మాకు కనువిప్పు కలిగేలే చేశావు. మేము చేసిన ఎన్నో పొరపాట్లను భరించావు, సహించావు. ఈ సంవత్సరంలో మరెందరికో, కుటుంబాలకో చేదు అనుభూతిని కలిగించావు. ఈ కరోనా మహమ్మారి వలన ఎన్నో కుటుంబాల్లో స్ఫూర్తిని నింపావు. ఈ 2021 సంవత్సరం ఎలా గడిచిపోయిందో తెలియదు కానీ, కొంత మేరకు నా సమయాన్ని ఇంట్లో పరిస్థితులన్నీ గమనించి కేటాయించి, మరికొన్ని దినాలు కాలేజికి వచ్చి లెక్చరర్స్ చెప్పే అంశాలన్నీ గ్రహించి, ఇంటికి రావడం, తిరిగి ఇంటి పనులు చేసుకోవడంలో నా సమయం ఇలా చాలా వరకు గడిచిపోయిందనీ నేను భావిస్తున్నాను. కానీ ఎందుకో తెలియదు కానీ, ఈ కరోనా కారణంగా ఎక్కడ ఎలా ఉంటుందో, ఎలా ప్రతిరోజు గడుస్తుందో అనీ అతిభయంతో కొనసాగిన నా ఈ ప్రయాణం ఈ రోజు 31 డిసెంబర్ చివరి దాకా ఇలా ముగిసింది.

కానీ... నేను ఈ నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టి ముందు నేను గతంలో చేసిన నా పొరపాట్లు, లేక ఇంకా ఏమైనా ఉంటే వాటన్నింటినీ మరిచిపోయి, మళ్ళీ కొత్త చిగురాకులా చిగుర్చి... ఈ రాబోయే కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ... పోయిన కాలానికి క్షమాపణ చెబుతూ... మరో కొత్త ప్రయాణానికి నాంది పలుకుతూ.... వెలుగువైపు నడుస్తున్నాను.

**జి. అఖిల్**
బి.ఏ, (హెచ్ఇపి), ఫస్ట్ ఇయర్

# కాలానికి నా లేఖ

ప్రియమైన మిత్రమా!

ఓ నా మిత్రుడా, సహోదరుడా, కాలమా... నేను క్షేమం, నువ్వు క్షేమంగానే ఉండవు, లేవు. ఇక మీద ఉంటావో, ఉండవో నాకు తెలీదు. బహుశా నీకు తెలియక పోవచ్చు. నీతో చాలా విషయాలు మాట్లాడాలని ఉంది. కాని నువ్వు నా కోసం ఆగావు. ఆగిన నేను నీతో మాట్లాడలేను. అయినా నాతో ప్రతిక్షణం కలిసి నడిచే మిత్రుడివి నువ్వే కాబట్టి చెబుతున్నా. ఈ 2021లో నేను చాలా పొరపాట్లు చేశా దానికి కారణం నువ్వే. అందుకు గాను నువ్వు నాకు క్షమాపణ చెప్పాలి. అయినా సరే, నేను ఏమి అనుకోను. ఒక్క నిమిషం చూసావా నిన్ను గుర్తు తెచ్చుకోకపోతే, మా రోజు గడవదు. నిజానికి నువ్వు నన్ను క్షమాపణ అడగడం కాదు. నేను నిన్ను అడగాలి క్షమించమని.

నువ్వు ఎవరిని గాయపరచలేవు. అలా అని సంతోషపరచను లేవు ఎటువంటి మూగ ప్రాణికవైన నిన్ను నేను కలుషితం చేశాను. ఎలా అని నువ్వు నన్ను అడుగవచ్చు. ఈ మధ్య ఒక చిన్న విషయం తెలుసుకున్నా. మనిషిని బట్టి నీకు విలువా అని, అందుకే మహనీయులు వెలసిన దినం అని ఆ రోజు ఈ రోజు అని ఘనంగా జరుపుకుంటారు. కాని నేను పుట్టిన రోజుని ఎవరు పట్టించుకోరు. అయినా బాధపడకు ఒక రోజు నన్ను బట్టి నిన్ను మెచ్చుకుంటారు.

అయినా నువ్వేమన్నా తక్కువ దానివా, ఎన్ని సార్లని అడుగ లేదు నిన్ను? నన్ను ఒకసారి కాలంలో వెనక్కి తీసుకుపొమ్మని. నా పొరపాట్లు మార్చుకునేందును కదా.! అవే పొరపాట్లు నన్ను ఇక్కడికి తీసుకుని వచ్చింది. కాలంలో ముందుకైనా తీసుకుని వెళ్ళమంటే, వెనక్కి తీసుకుని వెళ్ళని దానివి, ముందుకు ఎలా తీసుకుని వెళ్ళగలవు, అనే ఇంకో ఆలోచన.!

చివరిగా ఒక చిన్న విషయం మిత్రమా, నీకు ధన్యవాదాలు చెప్పాలని ఉంది. అందరికి శత్రువు కాదు అలా అని మిత్రుడివి కావు. మీరు నన్ను ఏ విధంగా చూస్తే అదే విధంగా ఉంటానని తెలియపరిచినందుకు.

సరే ఇప్పటి దాకా జరిగిందేదో జరిగిపోయింది. "అందరూ బాగుండాలి అందులో నేనుండాలి". ఈ నూతన సంవత్సరమైన మా మిత్రుడవ్వాలి. అందరి పెదాల మీద చిరునవ్వుల వర్షం కురవాలి. ఇలాగే జరుగుతుందని నీ మిత్రునికి మాటిస్తున్నావు కదూ.!

ఇట్లు

నీ ప్రియమైన మిత్రుడు

**ఆనందానికి మించిన ఆరోగ్యం లేదు. సంతోషానికి మించిన సంపద లేదు,**
**సేవకు మించిన స్వర్గం లేదు.**
**– కెల్ల త్రినాథ్**

**పి. ధర్మతేజ**
బి.ఏ., (హెచ్‌పిపి), ఫస్ట్ ఇయర్

# చేసిన పొరపాట్లకు వీడ్కోలు – చేయాల్సిన పొరపాట్లకు స్వాగతం

అది 2019వ సంవత్సరం నేను అతి కష్టంగా నా పదవ తరగతి (ఎస్ఎస్‌సి) పూర్తి చేసిన సంవత్సరం. అదే నా మొదటి మెట్టు నా జీవితంలోకి అడుగు పెట్టడానికి. అప్పుడు నేను గురుకుల సెట్ పరీక్షల ఫలితాల కోసం ఎదురు చూస్తున్నప్పుడు ఒక మొబైల్ కాల్ వచ్చింది మా నాన్న గారికి.

అవతలి నుంచి ఒక గొంతు... మీ అబ్బాటి సైనిక్ పాఠశాల పరీక్షలో పాస్ అయ్యాడు. ఫిజికల్, మెడికల్ టెస్టులకు రావాలి అని. ఒక వైపు సీటు వచ్చిందని ఆనందం. ఇంకో వైపు సీటు వచ్చినా ఫిజికల్, మెడికల్ టెస్టులో సెలెక్ట్ అవుతానో లేదో అన్న దిగులు.

సరే ఏదైతే అదైందని సెలక్షన్స్‌కి వెళ్ళా. ఫిజికల్, మెడికల్ టెస్టులో సెలెక్ట్ అయ్యా మా నాన్న గారి ఆనందానికి అవధులు లేవు. ఆ పాఠశాల కరీంనగర్‌లో ఉంది. అక్కడ ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఎంపిసి గ్రూపు తీసుకున్న పరీక్షలు కూడా బాగా రాస్తున్నా అంటే (అవి ఎఫ్ఏ–1, ఎస్ఏ–1, ప్రీఫైనల్ లాంటివి).

కళ్ళు మూసి తెరిచేలోగా సంవత్సరాలు ఇట్టే గడిచిపోతున్నాయి. 2021 మార్చిలో నా ఇంటర్మీడియేట్ ఫస్ట్ ఇయర్‌లో పరీక్షలు అప్పుడే అంతా సవ్యంగా జరుగుతున్న సమయంలో కరోనా అనే మహమ్మారి విజృంభిస్తుందన్న వార్తలు రోజు భయపెట్టిస్తున్నాయి. ఎలాగోలా సంవత్సరం మొత్తం కష్టపడి చదివి పరీక్షలు బాగా రాశా, ఇలా రాశానో లేదో అలా ప్రభుత్వం లాక్‌డౌన్ విధించింది.

ఇప్పుడు ఆన్‌లైన్ కథ మొదలైంది.

లాక్‌డౌన్‌లో ఏం జరిగిందంటే?

అలా లాక్‌డౌన్ మొదలయింది. పాఠశాలలు, కళాశాలలూ అన్నీ సెలవులు ప్రకటించాయి. మొదట్లో సెలవులు ప్రకటించే సరికి అందరూ ఆనంద పడ్డారు. కాని మెల్లమెల్లగా అర్థమైంది. ఈ లాక్‌డౌన్ వల్ల విద్యార్థుల జీవితాలు నాశన మవుతున్నాయని.

ఇక నా విషయానికి వస్తే నేను మొదట్లో అనుకున్నాను. ఇంట్లో చదువుకుందామని, కాని ఎంత ప్రయత్నించిన చదవలేకపోయాను. సరే చదువుకోలేక పోయినా పొద్దునే రన్నింగ్‌కు వెళ్దామనుకున్నాను. మొదటి వారం వెళ్ళాను. కాని తరువాత కూడా ఆసక్తి లేక వెళ్ళలేక పోయాను.

ఇటు చదువుకోలేక పోయాను, అటు రన్నింగ్‌కు కూడా వెళ్ళలేక పోయాను. సమయం మొత్తం వృధా అవుతుంది. నిమిషాలు కొన్ని గంటల్లాగా, గంటలు కొన్ని రోజుల్లాగా, వారాలు కొన్ని సంవత్సరాలుగా వృధా అయ్యాయి.

ఇలా అయోమయంలో వున్న సమయంలో ఒక వార్త వినపడింది. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పరీక్షలు నిర్వహించట్లేదు. ఫస్ట్ ఇయర్ మార్కులే డబుల్ చేస్తున్నామని, ఎందుకంటే కరోనా విజృంభిస్తుంది కాబట్టి.

ఇక ఏదైతే అదైయింది. గతం ఎలాగో తిరిగిరాదు. ఇక ఇప్పటి నుండైనా మారి డిగ్రీలో చేరాలనుకున్నా. ఎందుకంటే నా లక్ష్యం సివిల్స్ కాబట్టి. నేను డిగ్రీలో బి.ఏ., కోర్సు చేద్దామనుకున్నా. అప్పుడే దోస్త్ ఫస్ట్ ఫేజ్ రిలీజ్ అయింది.

ఇక డిగ్రీలో నాకు ఎస్సార్ అండ్ బిజియన్నార్ కాలేజిలో సీటు వచ్చింది. అది నేను అందరికీ తెలియజేశాను. అప్పుడు అందరూ నన్ను కాలేజ్ చాలా మంచిది అని ప్రోత్సాహించారు.

అది కాలేజీలో నా మొదటి రోజు. క్లాస్ టైం నాకు తెలియదు. కాబట్టి నేను కాలేజీకు 9 గంటలకు వెళ్ళా. అప్పుడే నాకు తెలిసింది. క్లాస్ 1 గంటకు అని, ఏదైతే అద్దైందని క్లాసు కచ్చితంగా వినాలని అక్కడే వున్న క్లాసు విని 4 గంటలకు బయటకు వచ్చా. క్లాసులు అర్థం కాలేదు మొదటి (నెల) అప్పుడు నేను అనుకున్నా అది ఉపాధ్యాయుడి తప్పు అని. కాని నాకు తరువాత అర్థమైంది అది నా తప్పని. ఎందుకంటే నేను చెప్పిన పాఠాన్ని ఇంటి దగ్గర చదవట్లేదని (రీవిజన్). నేను డైలీ సర్వీస్ చేయడం వల్ల నా సమయం మొత్తం వృధా అవుతుంది.

కాబట్టి నేను కాలేజ్ దగ్గరల్లో వున్న ఎస్సీ హాస్టల్‌లో చేరాను. అలా ఈ కథలూ జరిగే సరికి డిసెంబర్ వచ్చేసింది. అప్పుడే నిర్ణయించుకున్న ఈ లాక్‌డౌన్ వల్ల సమయం మొత్తం వృధా చేశాను మరియు నిర్లక్ష్యం చేశాను. డిసెంబర్‌లో సంవత్సరం గడుస్తున్న ఆఖరి రోజున నేను ఒక్కటే నిర్ణయించుకున్న గతాన్ని తిరిగి తీసుకురాలేను. ఈ 2022 సంవత్సరం నుంచైనా లేదు, ఇప్పటి నుండి సమయాన్ని వృధా చెయ్యను. క్లాసులు వింటాను. లీజర్ ఆవర్‌లో లైబ్రరీకి వెళ్తాను. కచ్చితంగా, సాయంత్రం రన్నింగ్‌కు వెళ్ళాలని మరియు బద్ధకం, నిర్లక్ష్యం నా దరిదాపుల్లోకి కూడా రాన్వివకూడదని నేను గట్టిగా నిర్ణయించుకున్నా.



QR Codes with Plants Name Boards
Dept. of Botony

**కె. మౌనిక**
బి.ఏ, ఫస్ట్ ఇయర్

# కాలానికి ఓ లేఖ

ఓ... కాలమా... నీకు నమస్కారం...

నీకు బంధాలు, అనుబంధాలు, మంచి, చెడు అను వాటితో సంబంధం లేకుండా నీ పనిని నువ్వు కొనసాగిస్తూ ఉంటావు. ఒక తల్లి గర్భంలో శిశువు తొమ్మిది నెలలు వుంటాడు. ఆ శిశువు జన్మించి, ఒక వయస్సుకు వచ్చే వరకు ఆ తల్లి పడే కష్టాలు నీకు తెలుసు. ఆ తల్లి పస్తులతో రేయి, పగలు కష్టపడుతుంది. తను తిన్నా, తినకపోయినా నువ్వు గడిచిపోతూనే ఉంటావు. ఒక మనిషి చనిపోయిన తరువాత ఆ మనిషి గురించి ఎంత మాట్లాడుకున్నా చనిపోయిన వ్యక్తి తిరిగిరాడు. అంటే నీవు మా జీవితంలో ఎంత ముఖ్యమో. తెలిసో, తెలియకో నేను ఏదైనా పొరపాటు చేసి ఉంటే ఈ పొరపాటు సర్దుకునే అవకాశం కూడా నాకు నువ్వు ఇవ్వవు. మేము తిన్నా, తినకపోయినా నువ్వు ఆగవు. సమయాన్ని అస్సలు వృధా చేయకూడదు అని మాకు తెలుసు కాని నువ్వు మా లక్ష్యాలకు చేరే సరికి తరిగిపోతావు ఎందుకు. ఓ కాలమా.. మానవుని జీవితంలో నీ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉన్నది. నీకు అనుగుణంగా నడ్చుకోకపోతే మానవునికి జీవితమే లేదు. ఓ కాలమా... నీవు మానవులతో పాటు నడవొచ్చు కదా... ప్రతి ఒక్కరు ఆనందంగా ఉంటారు.

ఇట్లు

కాలం కోసం ఎదురుచూస్తున్న ఓ అమ్మాయి.

**జి. ప్రగతి**
బి.ఏ, ఫస్ట్ ఇయర్

# చేసిన పొరపాట్లకు వీడ్కోలు – చేయాల్సిన పొరపాట్లకు స్వాగతం

నేను అనగా, జి. ప్రగతి గత ఏడాది (2021) సంవత్సరంలో చేసిన పొరపాట్లు ఏమనగా... గత ఏడాది కరోనా అనే మహమ్మారి వలన ప్రభుత్వం లాక్‌డౌన్ విధించింది. ఇంట్లోనే ఉండే పరిస్థితి. ఇంట్లో ఉంటూనే ఎన్నో పనులు నేర్చుకోవచ్చు. కాని నేను చేసిన పొరపాటు కేవలం సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ సమయాన్ని వృధా చేసాను. ఇంట్లో అమ్మ చెప్పిన పనులను కూడా చాలా తక్కువ పనులు చేసాను.

సెల్‌ఫోన్ చూసి ఎన్నో మంచి విషయాలు, ఎంతో జ్ఞానాన్ని పొందవచ్చు. కాని నేను ఉపయోగకర విషయాలు తక్కువ గాను, అనవసరమైన విషయాలు ఎక్కువగా చూసాను. ఇంట్లో ఉండి పుస్తకాలు చదవడం, కొత్త విషయాలు తెలుసు కోవడం, ఇంట్లో పనులు నేర్చుకోవడం వంటి పనులు నేను చేయలేదు.

నేను చేసిన పొరపాట్లు కొన్ని చిన్నవి అయినప్పటికి నా తల్లిదండ్రులు చాలా సందర్భాల్లో బాధపడ్డారు. ఎక్కువ కోపం వచ్చినప్పుడు అన్నం తినకుండా అలానే ఉండేదాన్ని. దాని వలన అమ్మ చాలా బాధపడేది. నాన్న చెప్పినట్లు చదవకుండా సమయాన్ని వృధా చేసి నాన్నని బాధపెట్టాను. ఇటువంటి పొరపాట్లు ఇంకా చేయను అని, చదువును, పనులకు నిర్లక్ష్యం చేయను అని, నేను చేసిన పొరపాట్లకు నా వీడ్కోలు.



**జి. ప్రగతి**
బి.ఏ, ఫస్ట్ ఇయర్

# నాకు నచ్చిన పాఠం

డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చదువుకున్న పాఠం "గొడగూచి" నాకు నచ్చిన పాఠం. ఈ రచన "పాల్కురికి సోమనాథుడు" రచించాడు. బాల్యంలో పిల్లల మనస్తత్వం, ముగ్ధత్వం ఎలా ఉంటుంది అని ఈ పాఠం ద్వారా చక్కగా అర్థమౌతుంది. తండ్రి శివదేవుడు నిత్యం శివుడికి నైవేద్యం సమర్పించేవాడు. తండ్రి ఊరికి వెళుతూ తన కూతురిని శివుడికి నైవేద్యం పెట్టమన్నాడు. తండ్రి మాట ప్రకారం గొడగూచి శివుడికి నైవేద్యం పెట్టింది. గొడగూచి ఒక పదేళ్ళ వయసు బాలిక. శివుడు ఆ పాలును స్వయంగా తాగుతాడు అని భావించి అక్కడే చూస్తుంటుంది గొడగూచి.

శివుడు పాలు తాగకపోవడంతో ఆమె ఆందోళన చెందింది. శివుడికి బొమ్మలు, పలహారాలు ఇస్తానని ఊరించింది. ఇది ఈ పాఠం పిల్లల మనసును, వారి ముగ్ధత్వమునకు అద్దం పడుతున్నాయి. గొడగూచి చిన్న పిల్ల కావడంతో ఆమె శివుడు ఆ పాలను తాగాలి అని నిర్ణయించుకుంది. ఇదే విషయం ఈ పాఠంలో గొడగూచి కూడా మొండిపట్టు పట్టింది. పిల్లలు తాము అడిగింది ఇవ్వనప్పుడు పంతం పడతారు, మొండిపట్టు పడతారు. గొడగూచి కూడా శివుడు పాలు తాగకపోయేసరికి మొండికేసింది. అలిగింది. శివుడు పాలను తాగకపోవడానికి గల కారణాలను ఊహిస్తుంది. శివుడు పాలు తాగకపోయేసరికి తన తలని నేలకి తాటించింది. పాలు తాగకపోతే తన వాళ్ళు తనని చంపేస్తారు అని ముందే తాను చస్తాను అని చెప్పింది. ఈ సన్నివేశంతో పిల్లలు తాము అనుకున్నది జరగడం కోసం ఏదైనా చేస్తారు అని తెలియజేస్తుంది. ఆమె ముగ్ధత్వానికి మెచ్చి శివుడు పాలను తాగాడు. గొడగూచి సంతోషించింది.

మరునాడు ఖాళీ గిన్నెతో వస్తున్న గొడగూచిని చూసి తండ్రి పాలు ఏమయ్యాయి అని అడగగా, శివుడు తాగాడు అని గొడగూచి చెప్పింది. మరుసటి రోజు కూతురితో పాటు తండ్రి కూడా ఆలయానికి వెళ్ళాడు. కాని ఆ రోజు శివుడు పాలు తాగలేదు. దీనితో కూతురే నిత్యం ఆ పాలను తాగేస్తుందని భావించి ఆమె పొట్ట చీలుస్తానని పట్టుకోబోయాడు. గొడగూచి భయంతో శివుడిని ప్రార్థించింది. శివుడు ప్రత్యక్షమై గొడగూచిని ఆలింగనం చేసుకున్నాడు. ఈ పాఠం ద్వారా పాల్కురికి సోమనాథుడు పిల్లలు వారి స్వభావము గురించి తెలియజెప్పాడు.

**ఈ పాఠంలో నాకు నచ్చిన అంశాలు:**

1. పిల్లలు వారి మనసులో ఏ కల్మషము లేకుండా ఉంటారో ఈ పాఠంలో గొడగూచి కూడా తన ముగ్ధత్వంతో శివుడికి నైవేద్యం సమర్పించింది.
2. పిల్లలు పని వయసులో ఏదైనా కావాలి, అది జరగాలి అనుకుంటే ఎలా మంకుపట్టు పడతారో గొడగూచి కూడా శివుడు పాలు తాగాలి అని మారాం చేసింది.
3. ఏ దిక్కు లేనప్పుడు ఆ దేవుడే దిక్కు అంటారు. అలానే తండ్రి నుంచి తప్పించుకుంటున్న గొడగూచిని శివుడు ఆలింగనం చేసుకున్నాడు.

**ముగింపు:** పిల్లలు మనసు స్వచ్ఛమైనది, నిర్మలమైనది వారి ఆలోచనల్లో ఏ కల్మషము లేకుండా ఉంటారు. పిల్లలని అందుకే దైవ సమానంతో చూస్తారు. వారి ముగ్ధత్వంతో ఎంతటి వారైన కిందికి దిగి రావాల్సిందే. వారికి కావాల్సింది జరగటం కోసం ఏదైనా చేసే పట్టుదల కలిగిన వారు మంచి, చెడులు తెలియకపోయినా వారి ముగ్ధత్వంతో ఎంతటి వారినైనా కరిగిస్తారు. మెప్పిస్తారు. ఈ పాఠం నాకు పిల్లల మనస్తత్వం గురించి వారి ఆలోచన విధానం గురించి చెప్పిన తీరు బాగా నచ్చింది. ఒక పాత్ర నుంచి నిజజీవిత సత్యాలను తెలియజెప్పారు.

బుక్ రీడర్స్ క్లబ్ పాఠకులు

# ఆయుర్వేద వైద్యం

మొక్కలను వైద్యం కోసం వినియోగించుట ఎంతో ప్రాచీనమైందని భారతీయ ఋగ్వేదంలోని కొన్ని మూలికలను ఉదహరించడాన్ని బట్టి తెలుస్తుంది.

ఋగ్వేద సూక్తాలలో చెప్పబడిన మొక్కలు సీమల్, పితవాన్, ఫలాన, పిపల అని నిర్ధారణగా చెప్పవచ్చు. వీటి గురించి ఇందులో చూచాయిగా చెప్పారు. వివరంగా తెలుసుకోవాలంటే ఆయుర్వేదంలో కనిపిస్తాయి.

చరక, సుశ్రుత, చరక సంహితలనే రెండు మహా గ్రంథాలు మనకు కనిపిస్తాయి. విదేశాలలో దొరికే వాటితో సహా 700 మూలికలను గూర్చి సుశ్రుత సంహితలో ఉంది. కాలక్రమేణ ఆయుర్వేద వైద్యంలోకి 1500 మూలికలు వచ్చి చేరాయి.

ఈ విజ్ఞానము కొంత దూర ప్రాంతములలో నివసించే ఆటవిక కుటుంబాలలో కాల గతిని ధిక్కరించి వంశపారంపర్యంగా వస్తున్నది. ఇది వారి పాటలలో, పద్యాలలో కూడా కనిపిస్తుంది. ఈ విజ్ఞానమును వృక్షశాస్త్రంలో ఒక భాగము 'ఎల్నో బోటనీ'గా ప్రత్యేకించి చూస్తారు.

**కె. భానూజ**
బి.ఏ. , ఫస్ట్ ఇయర్

# రైతు

వ్యవసాయం చేసి, ఆహారాన్ని ముడి సరుకును పండించే వ్యక్తిని రైతు అంటారు. వ్యవసాయదారుడు అని కూడా అంటారు. పంటలు పండించే వారినే కాక, మామిడి, కొబ్బరి, ద్రాక్ష వంటి తోటల పెంపకం, పాడి పశువుల పెంపకం, కోళ్ళ పెంపకం, చేపలు, రొయ్యలు పెంపకం మొదలైన వాటిన చేపట్టిన వారిని కూడా రైతులనే అంటారు. సాధారణంగా మనం రైతులను చులకనగా చూస్తాం. కానీ, మనం బ్రతకడానికి ఒక రకంగా కారణం వాళ్ళే అయ్యారు. రైతు మనకు, మన దేశానికి వెన్నెముక. మనం తినే ప్రతి మెతుకు పై రైతు కష్టం ఉంది. ఒక పూట పొలంలోకి వెళ్ళకపోతే పంట పండించక పోతే అటువాళ్ళు, ఇటు మనం బ్రతకడం చాలా కష్టం. కొంత మంది తల్లిదండ్రులు తమ పొలాన్ని కొంతమందికి కౌలుకు ఇస్తారు. వారు తమ పిల్లల కోసం ఊరు కాని ఊరు వచ్చి వ్యవసాయం చేస్తారు. రేయనక పగలనక కష్టించి పనిచేస్తారు. అలా వాళ్ళు కష్టపడటం వలన మనకు కడుపు నిండుతోంది. అలాంటి రైతును అవమానించకూడదు. ప్రతి రైతును గౌరవించాలి. మనం ఎప్పుడైతే రైతును గౌరవిస్తామో అప్పుడే మనకు అన్నం దొరుకుతుంది.

**జి. వంశీకృష్ణ**
బి.ఏ. (హెచ్‌పిసిఏ) , ఫస్ట్ ఇయర్

# అమ్మ ప్రేమ

లోకంలో అందమైనవి ఎన్నో ఉన్నా నీ అందమైన మనసు ముందు ఆదమరచిపోవాల్సిందే. అమృతం తీయనైనదే అయినా అమృతమమైన నీ ఆప్యాయత ముందు చిన్న బోవాల్సిందే. నువ్వు ఈ లోకంలోనే ఎంతో మంచిదానివి. నీ చల్లనైన సాన్నిహిత్యం ముందు ఓడిపోవలసిందే, కోరింది ఇచ్చే దైవం అన్నిటి కంటే ఎక్కువే అయిన నాకు అడగకుండానే జన్మనిచ్చిన నీ తరువాతే. నీ ప్రేమలో లేదు లోపం. నీ ప్రేమకి లేదు అంతం. అమ్మ ప్రేమ కన్న గొప్పది ఈ ప్రపంచంలో మరొకటి లేదు.

మరో జన్మంటూ ఉంటే నేను కోరేది నీ ప్రేమ ఒక్కటే .... అమ్మ...

నేను కోరేది ప్రేమ మాత్రమే అమ్మ...అమ్మ ప్రేమే అపురూపం, ఆమె త్యాగం పరిపూర్ణం. ఆమె గొప్పది.

అందుకే పెద్దలు 'మాతృదేవో భవ" అన్నారు. అంటే తల్లి దైవంతో సమానం అని.

**బి. శ్రీకాంత్**
బి.ఏ. (హెచ్‌పిపి) , ఫస్ట్ ఇయర్

# లైబ్రరీ

నేను ప్రతిరోజు కాలేజికి వెళుతున్నాను. మా కాలేజిలో లైబ్రరీ ఉన్నది. ఆ లైబ్రరీలో నాకు తెలియని పుస్తకాలు చాలా ఉన్నాయి. అందుకే నేను లైబ్రరీలో కొంత సమయం కేటాయించాలనే ఆలోచన కలిగింది. క్లాసులు పూర్తి అయ్యాక తెలియని విషయాలు నేర్చుకోవడానికి లైబ్రరీలోకి అడుగు పెట్టాను. అందులో చాలా రకాల పుస్తకాలు ఉన్నాయి. ఆ విషయాలు నేర్చుకోవాలనే ఆత్రుత కలిగింది. వెంటనే నాకు ఇష్టమైన తెలుగు పుస్తకం తెచ్చుకున్నాను. లైబ్రరీలో కూర్చున్నాను. మనసుకు హాయిగా ఉన్నది. ఎందుకంటే లైబ్రరీలో మనకు తెలియని ఎంతో సమాచారం ఉంటుంది. అవి ఏమిటంటే కవిత్వం, కథ, సాహిత్యం, నీతులు, సూక్తులు అంటువంటివి. ఇంకా భారతదేశంలోని వింతలు విశేషాలు మరెన్నో తెలుస్తాయని అనుకున్నాను. లైబ్రరీలో ఇంత గొప్ప విషయాలు తెలుస్తాయని, అది మా కాలేజిలో ఉండటం మా అదృష్టం అని అనిపించింది.

లైబ్రరీ అనేది విద్యార్థులకు ఎంతో అవసరం లైబ్రరీ వలన తెలియని విషయాలు, పుస్తకాల గురించి గొప్ప సమాచారం తెలుస్తుంది. నేను వెంటనే కొంత సమయం కేటాయించాను. లైబ్రరీ అనేది విద్యార్థులకే కాదు లెక్చరర్లకు కూడా ఉపయోగపడుతుంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుని మంచి తెలివి తేటలు పెంచుకోవటానికి ఉపయుక్తం. అందుకనే నేను ప్రతిరోజు లైబ్రరీకి వెళ్ళి కొత్త కొత్త విషయాలు నేర్చుకుంటున్నాను. లైబ్రరీ అనేది నా దృష్టిలో విజ్ఞాన గని.



**కె. దివ్య**
బి.ఏ. (హెచ్‌పిసిఏ) , ఫస్ట్ ఇయర్

# మా కళాశాల

మా కళాశాల పేరు ఎస్సార్ అండ్ బిజియన్నార్ కళాశాలగా వాడుకలో తెలిసిన మొదటి కళాశాల అది. ఎస్సార్ అండ్ బిజియన్నార్ అనగా (శ్రీరామ మరియు భక్త గెంటాల నారాయణరావు డిగ్రీ కళాశాల). తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల. జిల్లాలో తొలి డిగ్రీ కళాశాల ఇది. కాకతీయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ఇక్కడ అందిస్తున్నారు. ఒకనాటి వరంగల్ జిల్లాలో అంతర్భాగంగా ఉన్న ఖమ్మం 1 అక్టోబర్ 1953న కొత్త జిల్లాగా ఏర్పడింది. శ్రీ కవి రాజమూర్తి అనే పేరు గల సర్వదేవత్లో నరసింహమూర్తి (ఎస్.ఎస్.మూర్తి) ప్రధాన కార్యదర్శిగా ఏర్పడిన పేరెంట్స్ కమిటీ కృషితో తక్కెళ్ళపల్లి గ్రామం, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లాకు చెందిన శ్రీ గెంటాల నారాయణరావు తన ఇష్ట దైవం పేరుతో తనపేరు కలిపి పెట్టె షరతు మీద తొలుత గుట్టల బజార్ దాటిన తరువాత గ్రెయిన్ మార్కెట్ ప్రాంతంలో నెలకొల్పారు. ఆ సమయంలోనే పెద్దలంతా కలిసి 600 రూపాయలకు ఎకరం చొప్పున దాదాపు 70 ఎకరాలు భూమిని ఖమ్మంలో కొనుగోలు చేశారు. బొమ్మకంటి సత్యనారాయణ ఆమోదించిన విధంగానే ఎస్సార్ అండ్ బిజియన్నార్ కళాశాల ఏర్పడింది.

సర్దార్ పటేల్ స్టేడియం నిర్మాణం కోసం కళాశాల క్యాంపస్ మైదానాన్ని ఇచ్చారు. ఈ మైదానం ప్రధాన ఇంటర్ డిస్ట్రిక్ట్ ఇంటర్ స్టేట్ స్పోర్ట్స్ ఈవెంట్లను నిర్వహిస్తుంది. ఎస్సార్ అండ్ బిజియన్నార్ నిర్మాణాలు తన భూమిని కాకిరాయి వ్యాపారంకు లీజ్‌కు ఇవ్వటం వలన లక్షల రూపాయలు ఆర్థికంగా కలిసి వచ్చింది.

ఖమ్మం జిల్లా చుట్టు ప్రక్కల ఉన్న ప్రధాన మెగాలిథిక్ సైట్లతో పాటు డిగ్రీ కళాశాల ఆవరణలలో కూడా అత్యంత అరుదైన మెగాలిథికల్ సిస్ట్ బరియల్స్ బయట పడినవి. ప్రొఫెసర్ కె.పి.రావు మార్గనిర్దేశం చేశారు. హెలికాప్టర్ దిగేందుకు అనువైన ప్రదేశంతో పాటు నగరపు నడిబొడ్డున వుండి విశాలమైన వేదిక స్థలం ఉండటంతో అనేక ముఖ్య రాజకీయ బహిరంగ సభలకు ఇది కేంద్రం అయ్యింది.



Awareness on welfare schemes



**టి. లత**
బి.ఏ. (హెచ్ఇపి) , ఫస్ట్ ఇయర్

# కరోనా కాలంలో మా క్లాసులు

కరోనా కాలంలో మా క్లాసులు చాలా పోయాయి. మేము చాలా చాలా క్లాసులు వినడం లేదు. ఎందుకంటే కరోనా వల్ల చాలా మంది ఉద్యోగాలు, పాఠాలు, పనులు చేయడానికి ఇబ్బంది పెడుతుంది. కరోనా అందుకే పాఠాలు వినడం లేదు. కరోనా వల్ల చదివే వాళ్ళు కూడా ఇంట్లో పని లేక ఇటు చదువుకోక కరోనా వల్ల బాధపడుతున్నారు. మా క్లాసులు కూడా మంచిగా జరగడం లేదు. సర్ కూడా రావడానికి ఇబ్బంది పడుతున్నారు. అందుకే పాఠం లేదు క్లాసులు కూడా లేవు. మేము మా స్నేహితులు చదువుకునే కరోనా కాలంలో అందరూ చాలా దూరంగా కూర్చుకుని చదువుకోవాల్సి వచ్చేది. మా స్నేహితులతో కలవడానికి కూడా ఇబ్బందిగా ఉండేది. అప్పుడు కరోనా కాలంలో నేను రోజు మాస్క్ వేసుకుని వచ్చేదాన్ని. పాఠాలు చెప్పడానికి ఎక్కువగా సర్‌లు రాకపోయేది. అందుకే మా కరోన కాలంలో మాకు క్లాసులు జరగలేదు.

**పి. నందిని**
బి.ఏ. (హెచ్ఇపి) , ఫస్ట్ ఇయర్

# ప్రకృతి వైద్యము

